# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 287 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 29-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




కేసీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తున్నారు



సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అయ్యే బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్


## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే
# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు

## స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను...
# ఎవరినీ చేయనివ్వను
### అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన


- రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని టీటీడీకి సీఎం ఆదేశం
- రాజధానికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు
- గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి ఆటంకాలు కలిగాయని వ్యాఖ్య





అమరావతి: రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ విస్తరణ పనులను

మిగతా.. 2లో



బంగాళాఖాతంలో
## 'దిత్వా' తుపాను...
## 'దిత్వా' అంటే ఏంటో తెలుసా?

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ప్రధాన పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ.. మత్స్యకారులు అప్రమత్తం



మతం ఏదైనా మానవత్వం
# మర్చిపోకూడదు

- మంగళగిరిలో నూర్ మసీదును ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

అమరావతి: మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ,

మిగతా.. 2లో

## డబ్ల్యూపీఎల్ మెగా వేలం: దీప్తి శర్మను
## రూ. 3.2 కోట్లకు తిరిగి దక్కించుకున్న యూపీ వారియర్జ్!



డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలంలో యూపీ వారియర్జ్ వ్యూహాత్మక అడుగులు

రైట్ టు మ్యాచ్ కార్డుతో దీప్తి శర్మను రూ. 3.2 కోట్లకు దక్కించుకున్న వైనం

## కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..
## అందరినీ పిలిచి మాట్లాడతామన్న ఖర్గే




కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పోరుపై ఖర్గే స్పందన

సీనియర్ నేతలతో త్వరలో కీలక సమావేశం

## తెలంగాణ విజన్ డాక్యుమెంట్
# -2047లో వినూత్న ప్రణాళిక

- ★యువత, మహిళలు, రైతుల కోసం తెలంగాణ విజన్ డాక్యుమెంట్ -2047లో వినూత్న ప్రణాళిక
- ★ఈ మూడు రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణ
- ★పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి... భారీగా ఉపాధి కల్పనే లక్ష్యం
- ★మహిళలకు ఆర్థిక స్వావలంబన, కోటి మందిని కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రాధాన్యత
- ★వైవిధ్య పద్ధతుల్లో పంటల సాగు, మార్కెట్‌తో అనుసంధానంతో రైతులకు లాభాలు




హైదరాబాద్: రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేసేలా భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047ను మూడు సూత్రాలతో సిద్ధం చేస్తోంది. మహిళలు, యువత, రైతులకు ఇందులో అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రూపొందించిన ముసాయిదా నివేదికలో పలు ఆలోచనలను పొందుపర్చింది. రాష్ట్ర జనాభాలో సగ భాగం ఉన్న మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం.. యువశక్తిని ప్రపంచ పారిశ్రామిక విధానానికి సన్నద్ధం చేసేలా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి ఉపాధి బాట పట్టించడం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన

మిగతా.. 2లో

## ప్రపంచానికే ఆదర్శం మన యువత..
# వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు



ఢిల్లీ: భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్- 1'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా

మిగతా.. 2లో

## కాంగ్రెస్‌తో అస్సలు
# యుద్ధం అప్పుడే..

పరిశ్రమలకు చెందిన భూములను పప్పు, బెల్లం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చింది కేవలం 17శాతం రిజర్వేషన్లే

బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లలో 25శాతం కోత విధించారు




హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చింది కేవలం 17శాతం రిజర్వేషన్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లలో 25శాతం కోత విధించారని ఆరోపణలు గుప్పించారాయన.

మిగతా.. 2లో



# శబరిమలలో మరో అపచారం

- తేనె సరఫరాలో నిర్లక్ష్యాన్ని గుర్తించిన విజిలెన్స్
- ఫోమిక్ యాసిడ్ పాత కంటైనర్లలో తేనె సరఫరా
- పంపాలోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ తనిఖీల్లో లోపాలపై నోటీసులు
- తాజాగా సరఫరా అయిన తేనెను పక్కనపెట్టాం
- తేనెలో రసాయనాలపై ఇంకా పరీక్షలు జరగాలి
- కాంట్రాక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశాం: శబరిమల ఈవో బైజు
- తేనె కల్తీలో కుట్రకోణంపై పోలీసుల ఆరా




## ఐ-బొమ్మ కేసులో
# కీలక మలుపు..
### నిర్వాహకుడు రవి మళ్లీ కస్టడీకి!

- ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి మరోసారి పోలీసుల కస్టడీకి
- మూడు రోజుల పాటు విచారించనున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- బ్యాంకు ఖాతాలు, నెట్‌వర్క్‌పై మరింత సమాచారం రాబట్టడమే లక్ష్యం
- ఇటీవల ఐదు రోజుల పాటు విచారించిన అధికారులు

# దేవతల రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతా

- వెంకటపాలెం శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- రెండు దశల్లో రూ. 260 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు
- రెండేళ్లలో ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని టీటీడీకి సూచన
- రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అభినందించిన ముఖ్యమంత్రి



అమరావతి: రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పలువురు

మిగతా.. 2లో

## విజయవాడలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని పరామర్శించిన తాటిపర్తి. చంద్రశేఖర్



**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజు విజయవాడ జిల్లా జైలు నందు లిక్కర్ అక్రమ కేసులో అరెస్ట్ అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని పరామర్శించిన యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ , మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ మరియు చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు.

## పాడైన రోడ్లను బాగు చేయించి ఆదర్శంగా నిలిచిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ సూర్యచంద్ర



**నాతవరం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలోని చెర్లోపాలెం గ్రామ మార్గంలో ఇటీవల ముంతా తుఫాన్ ప్రభావంతో రహదారి తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల కారణంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, రోగులు, ఉద్యోగస్తులు రోజువారీ ప్రయాణాల్లో అనేక కష్టాలు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్వయంగా గమనించిన నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రాజాన వీర సూర్యచంద్ర శుక్రవారం సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా ముందుకు వచ్చారు. తన సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి, చెర్లోపాలెం మార్గంలోని గండిని పూర్తిగా పూడ్చించి రాకపోకలను సవ్యంగా కొనసాగేలా చేశారు. ఇదే కాకుండా చెర్లోపాలెం, జిల్లెడుపూడి, లక్ష్మిపురం, పార్వతీపురం, వెంకయ్యపాలెం వంటి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే మార్గంలో ఉన్న గుంతలను కూడా పూడ్చించి స్థానిక ప్రజలకు ఊరట కలిగించారు. సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని, వెంటనే స్పందించి, ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా స్వంతంగా ముందడుగు వేసిన సూర్యచంద్ర చర్యను స్థానికులు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ నాయకుడు అంటే ఇలానే ఉండాలి. మాటలు కాదు, పనులు మాట్లాడాలి. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు వెంటనే స్పందించి సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ అని ప్రశంసలు కురిపించారు. సామాజిక బాధ్యతతో, ప్రజల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా పనిచేయడం ద్వారా సూర్యచంద్ర రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ



**జి.మాడుగుల. నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలో జి సి సి సెల్స్ మ్యాన్ గా ఉద్యోగం ప్రారంభించిన వివిధ చోట్ల పనిచేసి పదవి విరమణ పొందే నాటికి అకౌంటెంట్ గా ఎదిగి ఎక్కడ ఎలాంటి మచ్చ లేకుండా ఎదిగిన రామచందర్ రాజు సేవలు ఎంతో అభినందనీయమని జి. మాడుగుల మాజీ ఎంపీపీ మాత్యారస వెంకట గంగ రాజు అన్నారు. శుక్రవారం స్తానిక జి సీ సీ కార్యాలయంలో ఈ మేరకు పదవిరమణ పొందిన రామచంద్ర రాజు కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాడేరు జిసీసీ డి ఎం కృష్ణప్రసాద్, చింతపల్లి డి. ఎం బుక్క వెంకటేశ్వర్లు హాజరై ఘనంగా శాలువాతో సన్మానించారు. రామచంద్ర రాజు సేవలు జి సి సి కు ఎంతో అవసరమని, శేషకాలం కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. పెట్రోల్ బ్యాంకు ఇంచార్జ్ కొండబాబు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటరమణ, గోడౌన్ ఇన్ ఛార్జ్ సింహాచలం రాజు, టీడీపీ నాయకుడు రామరాజు, సెల్స్ మ్యాన్ లు, కోటిబాబు, నిరీక్షణ రావు, గణపతి, సూరిబాబు, సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో అఖిల్ స్కూల్ విద్యార్థినీకి ద్వితీయ స్థానం

### విజేత యామినీలతను అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్



**ప్రత్తిపాడు, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల విశాఖపట్నంలో ఒకినావా మారిటల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ప్రత్తిపాడు మండలం అఖిల్ టాలెంట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న జి యామినీలత ఫైనల్ విభాగంలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారని అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవటం ద్వారా ఆత్మ విశ్వాసం,ఆత్మ స్థైర్యం పెంపొందుతుందనన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు విద్యతో పాటు ఆత్మ రక్షణగా కరాటేను తప్పకుండా నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పతకం సాధించిన జి యామినీలతను స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్,స్కూల్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,ఇంచార్జి నాగశ్రీ,కరాటే మాస్టర్ బుజ్జి తదితరులు అభినందించారు.

## బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే.... రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని కూటమిరాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా అయన సేవలను స్మరించుకుంటూ స్థానిక హై స్కూల్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వర్ణ, కుల, వ్యవస్థకు ప్రాణం పోసిన మనుస్మృతి కి, కుల వివక్షతకు, సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా మానవీయ సమ సమాజ స్థాపనకు అవిశ్రాంత పోరాటం చేశారన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని భావించి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడుగా అభివర్ణించారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలని ఈ సందర్భంగా కొండబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే..!!



**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా" షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి పురస్కరించుకొని సొసైటీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఇస్మాయిల్ మాట్లాడుతూలి మహాత్మా జ్యోతిరావు పూలే ఒక సామాజిక కార్యకర్త కుల వివక్షత అంటరానితనము మహిళల విద్య కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడని తెలియజేశారు మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ఆదర్శాలను సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ముటుకూరి వెంకటేశ్వర్లు, సొసైటీ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ చోటు, సయ్యద్ ముక్తియార్, షేక్ కరిముల్లా, షేక్ ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులు



**జగ్గంపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పరివర్తన స్థలంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి ఉపాధ్యాయులు దాడి బాబురావు అధ్యక్షతన ఇన్చార్జ్ హెచ్ ఎం హుస్నార బేగం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయిని మహదాసు గంగాభవాని మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు మహాత్మ జ్యోతిరావు పూలే గారు కృషి చేసారు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, అంటరాని కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు%ళ1ఠళ2ఠ% అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారు. , ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని అన్నారు ఉపాధ్యాయులు భారతదేశంలో అంటరానితనం ఎక్కువైన రోజుల్లో మనిషిని మనిషిగా చూడనటువంటి పరిస్థితులలో అందరూ సమానమే అని సమాజానికి సాటి చెప్పి అంటరానితనం మీద మొట్టమొదటిగా ఉద్యమ ప్రారంభించినారు ఆయన ప్రారంభించిన ఉద్యమాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆదర్శంగా తీసుకుని అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసినారు వారి యొక్క కృషి ఫలితమే అంటరానితనానికి స్వస్తి పలికింది అని అన్నారు ఎం.కె చక్రవర్తి మాట్లాడుతూ విద్య లేక ఆలోచన శక్తి కోల్పోతారు ఆలోచనశక్తి లేక మంచి ప్రవర్తన కోల్పోతారు మంచి ప్రవర్తన లేక అభివృద్ధిని కోల్పోతారు అభివృద్ధి లేక సంపాదన కోల్పోతారు సంపద లేక శూద్రులు అయ్యారు ఇన్ని అనర్థాలకు విద్య కారణమని అన్నారు ఇన్ని అనర్థాలకు కారణం విద్య లేకపోవడమే కనుక అన్ని అనర్థాలను జయించడానికి విద్యను అర్జించడం అత్యవసరం అని శూద్రుల కొరకు పాఠశాల స్థాపించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో వి ఎస్ ఎన్ మూర్తి డి. పద్మావతి. డి. ప్రదీప్‌కుమార్. ఆర్ కళ్యాణ్ పైడిశ్వర్ డి. గంగా భవాని. కె ఎ వి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం.పి. వాణి జి ఎస్ వి ప్రసాద్ జి. జయబాబు.వి.నరసింహమూర్తి. బి. రామకృష్ణ. ఎం. విజయ లక్ష్మి కె. బంగారయ్య జి. కనకదుర్గ.బి. స్వరూప. ఎం. గంగాభవాని ఆర్.సోమలమ్మ.కె. రాజు ఎ. పరదేశమ్మ. జె. రాణి. తదితరులు పాల్గొన్నారు

# న్యాయం కోసం గొంతెత్తితే దాడులు, తప్పుడు కేసులా..?




### మైనింగ్ మాఫియా అరాచకానికి అడ్డతీగల సాక్ష్యం

### ఆగ్రహం వ్యక్తం చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం న్యాయం చేయాలని అడిగిన పాపానికి బాధితులపై పథకం ప్రకారం దాడులు చేయించడమే కాకుండా, దాడికి గురైన వారిపైనే తప్పుడు కేసులు నమోదు చేయించడం అత్యంత దారుణమని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ క్వారీ కార్యకలాపాల వెనుక ఉన్న మైనింగ్ మాఫియా, కొందరు స్థానిక అధికారులు కలసి ఈ సంపూర్ణ కుట్రకు తెరలేపారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరసాపురం ప్రాంతంలోని అక్రమ క్వారీ కారణంగా ఎన్నో ఆదివాసీ కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, క్వారీ ప్రాంతంలో విచ్చలవిడిగా జరుగుతున్న బ్లాస్టింగ్ వల్ల ప్రజల ఆస్తులకు నష్టం, పర్యావరణ కాలుష్యం, నీటి వనరుల కలుషితత వంటి తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశ్యంతో బాధితులు న్యాయం కోసం రంపచోడవరం ఐటిడిఏ పీఓకి ఫిర్యాదు చేయడం సరైన చర్యేనని ఆయన స్పష్టం చేశారు. ఫిర్యాదు చేసినందుకే దిరిసినపల్లి గ్రామంలో ఒక బాధిత కుటుంబాన్ని సమాజం నుంచి వెలివేయడమే కాకుండా, వారి మీద ఒత్తిళ్లు పెంచారన్నారు. ఈ ఘటనపై న్యాయం కోరుతూ ఈ నెల 24వ తేదీన బాధితులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో ఐటిడిఏ పీఓకు ఫిర్యాదు చేసిన సమయంలో విచారణకు వచ్చిన మైనింగ్ ఏడీ, అలాగే రంపచోడవరం తహసీల్దార్ కలిసి ఆదివాసులను రెచ్చగొట్టి బాధితులపై దాడికి ప్రేరేపించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, బాధితులకు అండగా నిలిచిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పై కూడా ప్రజలను రెచ్చగొట్టి దాడికి పాల్పడేలా చేశారని తీగల బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సూటిగా చెప్పాలంటే అధికార వర్గాలే మైనింగ్ మాఫియాకు వంతపాడుతున్నాయనే దానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు సంబంధించిన అంశాల్లో మైనింగ్ ఏడీ, రంపచోడవరం తహసీల్దార్, అలాగే క్వారీ నిర్వాహకులపై ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులపై, దాడికి గురైన వారిపైన ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెట్టించారని, అవన్నీ తక్షణమే తొలగించకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. బాధితులను కొట్టించడం మాత్రమే కాకుండా, వారిపై తప్పుడు కేసులు పెట్టించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని ఆదివాసీలకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

# నరసాపురం నల్లరాయి క్వారీలపై ప్రశ్నించిన ఆదివాసీలపై మైనింగ్ మాఫియా దాడి కుట్ర!

### బాధితులపై పెట్టిన తప్పుడు కేసులు రద్దు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్





**రంపచోడవరం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని నరసాపురం గ్రామంలో కొనసాగుతున్న నల్లరాయి క్వారీల వల్ల తమ జీవితాలు నాశనమవుతున్నాయని గత ఎనిమిది నెలలుగా ఆదివాసీలు శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నారని, అయితే ఈ పోరాటాలను అణిచివేయాలనే ఉద్దేశంతో మైనింగ్ మాఫియా, స్థానిక మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు కలిసి ముందస్తు ప్రణాళికతో దాడులు చేయించారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై శుక్రవారం రోజున పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు వెల్లడించారు. నల్లరాయి క్వారీల వల్ల భారీ నష్టం %-% పర్యావరణ విపత్తు గ్రామ సమీపంలో జరుగుతున్న నల్లరాయి క్వారీల కారణంగా ఆదివాసీలకు చెందిన గృహాలు, వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని, నీటి వనరులు కలుషితమవుతున్నాయని, పర్యావరణ కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధితులు న్యాయం కోరడమే తమ నేరమా? అని ప్రశ్నించారు. ఫిర్యాదు చేసినందుకే దాడులు %-% ఇదేనా న్యాయం? నష్టపరిహారం ఇవ్వాలని, అక్రమ క్వారీలను మూసివేయాలని అధికారులు వద్ద ఫిర్యాదు చేసినందుకు కొంతమంది ఆదివాసీలను రెచ్చగొట్టి, ప్రశ్నించిన ఆదివాసీ నాయకులపై దాడులు చేయించారని, ఆపై దాడికి గురైన వారిపైనే తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. మైనింగ్ ఏడి, తాసిల్దార్‌పై ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి ఈ దాడులకు పరోక్షంగా మద్దతిచ్చిన పాడేరు మైనింగ్ అధికారి, రంపచోడవరం తాసిల్దార్, క్వారీ నిర్వాహకులపై ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని స్పష్టమైన డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు ఎత్తివేయకపోతే ఉద్యమం తీవ్రతరం "బాధితులను కొట్టించడమే కాకుండా, వారిపైనే తప్పుడు కేసులు పెట్టించారు. ఈ అక్రమ కేసులను తక్షణమే రద్దు చేయాలి. లేనియెడల దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం" అంటూ వంతల నాగేశ్వరరావు హెచ్చరించారు. అలాగే, ఈ వ్యవహారంపై బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. నాయకుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్‌కు చెందిన నాయకులు సోమేల చంద్రబాబు, సోమేల బాలరాజు, కిల్లో రాజారావు, దూసరి చిన్నారావు, కిల్లో బాబురావు, కిల్లో చిన్నారి తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# ఆదివాసీలకు న్యాయం ఎప్పుడు? గత ప్రభుత్వంలో మొదలైన "భూ" కుంభకోణం కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగుతున్న నిర్లక్ష్యం



అధికారుల అండదండలతో నీరుగారుతున్న పోలవరం ముంపు గిరిజనుల నష్టపరిహారం కేసు

**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం గుబ్బలంపాలెం గ్రామానికి చెందిన పోలవరం ముంపు ఆదివాసీ (పీవీటీజీ) కుటుంబాలు %-% ధర్మేటి కాంతమ్మ, పాయం వీరరాఘవ, ముళ్ల సీతయ్యమ్మ తదితరులకు సంబంధించిన సుమారు 30 ఎకరాల భూమి నష్టపరిహారం విషయంలో జరిగిన భారీ అవినీతి ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో కొంతమంది భూదళారులు, బినామీ గిరిజనులను అడ్డుపెట్టుకుని, ఈ ఆదివాసీ కుటుంబాలకు రావాల్సిన సుమారు రూ.2 కోట్ల 24 లక్షల నష్టపరిహారాన్ని అక్రమంగా దోచుకుతిన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రవీణ్ ఆదిత్య ఆధ్వర్యంలో సంయుక్త విచారణ చేపట్టగా, ప్రధాన దళారి కోమలి కిషోర్ సత్యనారాయణ బృందం పాత్ర వెలుగులోకి వచ్చింది.

**సీసీటీవీ ఆధారాలు ఉన్నా... నిద్రలోనే కేసు!**

రంపచోడవరం ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన విచారణలో కొంత మేర అక్రమాలు వెలుగుచూశాయి. అనంతరం అప్పటి సబ్ కలెక్టర్ కల్పశ్రీ జరిపిన విచారణలో పూర్తి ఆధారాలు సేకరించి, సీసీటీవీ ఫుటేజ్‌లో కూడా రికార్డు చేసినట్లు తెలిసింది. అయినప్పటికీ, ఈ ఘటనకు సంబంధించి నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ చార్జ్‌షీట్ దాఖలు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**ఏఎస్పీ కార్యాలయ రైటర్ "సాయి" పై తీవ్రమైన ఆరోపణలు**

ఈ కేసు నీరుగారడానికి ప్రధాన కారణంగా ఏఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న రైటర్ సాయి వ్యవహారం మారిందని గిరిజనులు ఆరోపిస్తున్నారు. గత నాలుగేళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఈ రైటర్, అప్పటి ఏఎస్పీ కృష్ణకాంత్ పటేల్కి భూదళారుల తరపున రాయబారం నడిపి భారీగా ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దళారుల నుంచి ఎప్పటికప్పుడు డబ్బులు తీసుకుంటూ, "కేసు విచారణలో ఉంది" అంటూ ఫైలును సంవత్సరాలుగా ఆపేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. పోలవరం ముంపుతో ఇళ్లు పోయాయి%ఔ% నష్టపరిహారం దళారుల పాలైంది "పోలవరం ప్రాజెక్టు ముంపులో మా ఇళ్లు పోయాయి. ఇప్పుడు మాకు మిగిలింది ఒక్క ఇల్లు మాత్రమే. తినడానికి గింజలు లేని స్థితిలో ఉన్న మాకు రావాల్సిన డబ్బులు దళారులు తినేశారు. పోలీసు అధికారులు కూడా సహకరించడం లేదు. మాకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది?" అంటూ ఆదివాసీ కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి.

**నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదు**

ఈ అక్రమాలకు సంబంధించి బాధితులు ఇప్పటికే హైకోర్టు, సుప్రీంకోర్టు హ్యూమన్ రైట్స్‌కు సంబంధించిన న్యాయవాదుల దృష్టికి విషయం తీసుకెళ్లినట్లు, అల్లూరి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్యక్షుడు మీడియాకు తెలిపారు. త్వరలోనే సంబంధిత అధికారులకు నోటీసులు జారీ అవుతాయని ఆయన వెల్లడించారు.

**కూటమి ప్రభుత్వంలో అయినా న్యాయం జరగాలంటూ డిమాండ్**

"వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఈ అవినీతిపై కూటమి ప్రభుత్వం వచ్చాక అయినా న్యాయం జరుగుతుందని ఆశించాము. కానీ ఇప్పటికీ ముద్దాయిలపై చార్జ్‌షీట్ వేయలేదు. మాకు న్యాయం కావాలంటే ముందుగా ఏఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న రైటర్ సాయిని వెంటనే బదిలీ చేయాలి" అని గుబ్బలంపాలెం గుడానికి చెందిన ఆదివాసీ గిరిజనులు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు

## ప్రజల సమస్యలను పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తా

### ప్రజల కోసం.. ప్రజలతోనే ప్రజాదర్బార్




**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, శనగ నారాయణరెడ్డి , పేరుమాల్ల మల్లికార్జున, వేగినాటి శీను, మహేష్ నాయుడు మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి
శనివారం 29-11-2025

# రంపచోడవరంలో విద్యకు నూతన ఊపిరి విశ్వహిందూ పరిషత్ జీ.వీకే అప్పర్ ప్రైమరీ స్కూల్ నూతన భవనం ప్రారంభం

**రంపచోడవరం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరంలో విద్యాభివృద్ధికి మరొక మైలురాయిగా నిలిచేలా విశ్వహిందూ పరిషత్ జీ.వీకే అప్పర్ ప్రైమరీ స్కూల్ నూతన భవనం ఘనంగా ప్రారంభమైంది. ఈ నూతన భవనాన్ని పాఠశాల పాలకమండలి అధ్యక్షులు మాన్యశ్రీ వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు %-% శ్రీమతి భ్రమరాంభ దంపతులు ఆదివారం శుభప్రదంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా శ్రీ తనికెళ్ల సత్య రవికుమార్ పాల్గొని, విద్యాభివృద్ధిపై ప్రాసంగికంగా మాట్లాడారు. సభకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ భావన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ మంగాబోజయ్య, ఎంపీడీవో శ్రీ పి.వి.వి.యస్ ప్రసాద్, ఎంఈఓ శ్రీ పి.యల్. శ్రీనివాసరావు, ఎంఈఓ నరసింహారావు, చిక్కం సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాసరావు, మిర్తివాడ కృష్ణారెడ్డి, గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి, యర్రా ఆనందరావు, అద్దంకి వేంకటేశ్వరరావు తదితర ప్రముఖులు హాజరై తమ శుభాకాంక్షలు



తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా %-% మండల కార్యవర్గ సభ్యులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గిరిజన విద్యార్థులకు ఇది వరమని ప్రశంస ఈ కార్యక్రమంలో మాట్లాడిన స్థానిక హెచ్.డి.పి.పి. కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ % ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి విడిపోయి, అల్లూరి సీతారామరాజు జిల్లాగా, త్వరలో కొత్తగా పోలవరం జిల్లాగా మారబోయే రంపచోడవరం జిల్లా కేంద్రంలో గిరిజన విద్యార్థుల కోసం విశ్వహిందూ పరిషత్ అందిస్తున్న విద్యా సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నూతన భవనం ద్వారా పేద, గిరిజన విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని తెలిపారు.

**విద్యాభివృద్ధే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు**

గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధే లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ నూతన భవనం ప్రారంభంతో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో రెండు నెలల పొడిగింపు: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురము, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ( ఏబీ నెట్వర్క్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు 01.12.2025 నుండి 31.01.2026 వరకు లేదా నూతన అక్రెడిటేషన్ లు జారీ ప్రక్రియ పూర్తి వరకు ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్ విశ్వనాథన్ ఐఏఎస్ గారు శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం నవంబర్ 30, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే 01.12.2025 నుండి 31.01.2026 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కులవ్యతిరేక సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి.

యానం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్): భరతమాత ముద్దుబిడ్డ బడుగు-బలహీన వర్గాల అశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్యస్ఫూర్తి ప్రదాత,మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ ఎస్పీ-వరదరాజన్ ఎస్పైలు-పునీత్ రాజ్, శేరు నూకరాజు, మున్సిపల్ కమిషనర్, హంసాని రామలక్ష్మణుడు,కొల్లు ప్రసాద్,విద్యార్థిని- విద్యార్థులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామ లక్ష్మణుడు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం-కుల వ్యవస్థ నిర్మూలన -వెనుకబడిన కులాల విద్యకోసం పనిచేసిన మహాత్ముడని,విద్య లేనిదే వికాసం లేదు, వికాసం లేనిదే పురో గతి లేదు,పురోగతి లేనిదే ప్రగతి లేదు,ప్రగతి లేకనే శూద్రులు అతిశూద్రులు అధోగతి పాలయ్యారని, ఇన్నిఅనర్థాలకు మూలం విద్య లేకపోవడమేనని చెప్పిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని,పూలే మరియు అతని భార్య సావిత్రిబాయి పూలే ఇద్దరూ భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, జ్యోతిరావు పూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే వాడలో బాలికలకోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారని, ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమానహక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఈసంస్థలో అన్ని మతాలు-కులాల ప్రజలు భాగం కావచ్చునని చాటి చెప్పిన మహామనిషి పూలే అని,1888లో మహారాష్ట్ర సామాజిక కార్యకర్త విఠల్‌రావు కృష్ణజీ వందేకర్ పూలే కు మహాత్మా అనే గౌరవ బిరుదును ప్రదానం చేశారని రామలక్ష్మణుడు ఈ సందర్భంగా తెలిపారు.

# జగన్ పాపాల పాలన.. నేటికీ పేదల్ని శాపంలా పీడిస్తోంది : ప్రత్తిపాటి





గత అవినీతి మంత్రి డబ్బుకోసం చిలకలూరిపేటలో చేసిన పాపాలు ప్రజల్ని ఇప్పటికీ వేధిస్తున్నాయి.

ధనార్జనే ధ్యేయంగా దిగువ, మధ్యతరగతి ప్రజల్ని అక్రమ లేఅవుట్లతో మోసగించి ముఖం చాటేశారు.

భూములపై గీతలు గీసి, ప్లాట్లని చెప్పి కనీస వసతులు లేకుండానే ప్రజలకు అంటగట్టారు.

167 ఏ జాతీయ రహదారి విస్తరణకు భూములిచ్చిన రైతులకు న్యాయం చేయడంలో గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చూపారు.

నేటి మార్కెట్ ధర ప్రకారం పరిహారం నిర్ణయిస్తే రైతులకు మేలు జరిగేది

ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** 167 ఏ జాతీయ రహదారి విస్తరణతో రైతులకు జరిగిన నష్టం గత పాలకుల పాపాల ఫలితమేనని, రోడ్ల కోసం భూములు, స్థలాలు, ఇళ్లు ఇచ్చిన వారికి అన్యాయం జరగడాన్ని సహించబోమని, అవసరమైతే టోల్ వసూలు కాలపరిమితి పెంచైనా రైతుల్ని ఆదుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) నిర్వహించిన ప్రత్తిపాటి.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

**గత ప్రభుత్వ అరాచకాలు, దోపిడీపైనే ఎక్కువ ఫిర్యాదులు..**

గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, దోపిడీపైనే ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్న ప్రత్తిపాటి, టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను గత ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో సొంతింటి కోసం ప్రజలు దరఖాస్తులు ఇస్తున్నారన్నారు. కూటమిప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు టిడ్కో సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, అసంపూర్తిగా ఉన్నఇళ్లను సకాలంలో పూర్తి చేసేలా పనులు ప్రారంభమయ్యాయని ప్రత్తిపాటి చెప్పారు. మార్చి నాటికి అర్హులకు ఇళ్ల కేటాయింపు పూర్తవుతుందన్నారు. జగన్ హయాంలో కేటాయించిన సెంటు పట్టాల కేటాయింపు, జగనన్న కాలనీల నిర్మాణ సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం ఉండబట్టే ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు.

**పేదల పేరు చెప్పి జగన్ రాష్ట్రాన్నే కొల్లగొట్టాడు.**

ఐదేళ్ల జగన్ పాలన పాపాలు పేదలకు శాపంగా మారాయని, పేదల పేరుచెప్పుకొని వారిని ఉద్ధరిస్తున్నట్టు ప్రజల్ని నమ్మించిన జగన్, రాష్ట్రాన్నే కొల్లగొట్టాడని దాని ఫలితమే కూటమిప్రభుత్వంలో ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న సమస్యలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సహా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించే గ్రీవెన్స్ లకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడానికి జగన్ దోపిడీ, అవినీతి, అరాచకాలే కారణమన్నారు.

**ప్లాట్లపేరుతో అవినీతి మంత్రి కోట్లు కాజేశారు**

చిలకలూరిపేట నియోజకవర్గంలో గతంలో ప్రాతినిధ్యం వహించిన మాజీ అవినీతి మంత్రి ధనార్జనే ధ్యేయంగా అక్రమ లేఅవుట్లను పెంచి పోషించారని, కేవలం భూములపై గీతలు గీసి ప్లాట్లు అమ్ము కొని వారి దారి వారు చూసుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. గత ఐదేళ్లు చిలకలూరిపేట పట్టణానికి చుట్టు పక్కలున్న భూముల్లో అనధికార లేఅవుట్లు, అక్రమ రిజిస్ట్రేషన్లు, అడ్డగోలుగా సాగాయన్నారు. కాలువలు, డొంకలు, వాగులు, వంకలు సహా చివరకు ప్రభుత్వ భూముల్ని కూడా అమ్మకానికి పెట్టేసి కోట్లు కొల్లగొట్టేసి నేడు ప్రజలకు ముఖం చాటేశారని ప్రత్తిపాటి తెలిపారు. వారు చేసిన పాపాల నుంచి తమను కాపాడాలంటూ భూములు కొన్నవారు దిక్కుతోచని స్థితిలో నేడు తమను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. మధ్య, దిగువ తరగతి ప్రజల ఆశల్ని సొమ్ముచేసుకున్న గత పాలకుల్ని ఉపేక్షించేది లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**నిర్లక్ష్య ఫలితమే 167ఏ జాతీయ రహదారి రైతుల సమస్య..**

167 ఏ జాతీయ రహదారి విస్తరణ వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం గత ప్రభుత్వంలో పరిహారం నిర్ణయించలేదని, దాంతో వారు ఇప్పుడు న్యాయం చేయమంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రైతులకు న్యాయం జరిగేలా, వారికి సంతృప్తికరమైన ధర ఇవ్వాలని, అవసరమైతే టోల్ ఛార్జీలు మరికొన్నాళ్లు పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రైతుల సమస్యలపై కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, గతపాలకుల నిర్లక్ష్యంతో నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కోర్టులు, చట్టాలున్నాయని రైతుల్ని ఇబ్బందిపెట్టేలా వ్యవహరిస్తామంటే సమస్య ఇంకా జటిలం అవుతుందన్నారు. భవిష్యత్ లో జరిగే రోడ్డు విస్తరణలో కూడా ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వాడకం వల్ల మానవుని మనుగడకు ఎంతో ఉపయోగం

గోమంగి మండల సాధన సమితి బృందం

**కొయ్యూరు(పాడేరు )అల్లూరి జిల్లా నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం తమ చేతుల్లో లేదనడానికి ఎటువంటి సందేహమే లేదు. వ్యవసాయ ఉత్పత్తులు మొత్తం ఎరువుల కోరల్లో చిక్కుకుపోయింది. దాంతో ప్రజా ప్రయోజనానికి ఎంతో నష్టం వాటిల్లే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చిరుధాన్యాల వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని బారి ఎత్తున ప్రచారం కూడా ముమ్మరం చేస్తుంది. అందులో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ టి డి ఏ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సాధికారత సంస్థ ద్వారా ప్రతి శుక్రవారం ఐ టి డి ఏ లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లో నుండి వస్తున్న కల్సిదారులకు ప్రచారం చేయడంతో పాటు కొనుగోలు వాటి వాడకం వల్ల మానవుని మనుగడకు ప్రయోజనాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేసే క్రమంలో పెదబయలు మండలానికి చెందినా గోమంగి మండల సాధన సమితి బృందం బొంజు బాబు జెడ్పీటీసీ ఎంపీపీ బోండా వరహాలమ్మ, కూడా రాధాకృష్ణ, కొమ్ము అనంత పద్మనాభం, వై కుమార్, రవి వర్మ, రమేష్ బాబు, యువరాజ్, లు స్వయాన మిలిట్స్ తో తయారు చేసిన రాగి అంబలి కొని తాగుతూ ప్రచారం చేశారు. దాంతో స్పందనకు వచ్చిన పలువురు వారి ప్రచారానికి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ




సందర్భంగా గోమంగి మండల సాధన సమితి బృందం వారు మీడియాతో మాట్లాడుతూ.. మన పూర్వీకులు చిరుధాన్యాలు పండించి వాటినీ వద్దం వల్ల ఆరోగ్యంగా ఉంటూ ఎక్కడ పని చేసేవారని, అదికంగా ప్రోటీన్స్ మానవుని మనుగడకు ప్రయోజనాలను అందించే విధంగా ఉండేదని అన్నారు. కాగా ఇప్పుడున్న జనరేషన్లో ఇదేమీ ఎక్కడం లేదని రకరకాల తినుబండారాలు తింటూ కావాలనే అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటూ ఆసుపత్రి పాల్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికార్లు చిరుధాన్యాల వ్యవసాయ రంగం అభివృద్ధి కి ఎంతో కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతు సాధికారత సంస్థ ప్రతినిధి చిట్టపులి. జగదాంబ పాల్గొన్నారు.

# గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటుకై కలెక్టర్ కు వినతి

గోమంగి కేంద్రంగా నూతన మండలం ఏర్పాటుకై మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలి.






**కొయ్యూరు (పాడేరు) అల్లూరి జిల్లా నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా పెదబయలు మండలాన్ని విభజించి గోమంగిని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు కమిటీ ఈనెల 5వ తేదీన గోమంగిని మండల కేంద్రంగా ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు పెదబయలు జెడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు,కుడా రాధాకృష్ణ, కొమ్మ అనంత పద్మనాభం, ఒక ప్రకటనలో తెలిపారు గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, గోమంగి మండలం గా ఏర్పాటు చేస్తే మారుమూల 13 పంచాయతీల అభివృద్ధి ఆదివాసీల సమస్యలు పరిష్కరించుకోవటం సౌలభ్యం అవుతుందని వారన్నారు. వారం రోజుల్లో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని మంత్రుల కమిటీ తెలిపిందని, అందుకే ఈరోజు మరొకసారి కలెక్టర్ గారికి గోమంగి మండలం ఏర్పాటు కొరకు వినతి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు గల్లీలు రమేష్ బాబు, గంపరాయి రవి వర్మ, కే యువరాజు, కర్జ వై కుమార్, బి సుధాకర్, ఏ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మసీదు ఆవరణలో సైడ్ డ్రైనేజ్ కాలువ శంకుస్థాపన చేసిన టీడీపీ ఇన్ఛార్జ్ గూడూరి.ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణం లోని పాత రిజిస్టర్ ఆఫీస్ దగ్గర మసీదు లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం మసీదు ఆవరణలో సైడ్ డ్రైనేజ్ కాలువ శంకుస్థాపన చేసిన టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చూడడమే ధ్యేయం మన్నారు పట్టణంలోని ఎటువంటి సమస్యలు వచ్చిన తక్షణమే పరిష్కరిస్తానన్నారు. రోడ్ల పరిశుభ్రత కాలువలలో మురికి లేకుండా వీధిలైట్లు ప్రజలు వ్యాధులు దోమల నుండి జ్వరాలు ఇతర అనారోగ్య పరిస్థితులకు ప్రలోభం కాకుండా ఎరిక్షన్ బాబు పరిశుభ్రతపై ఎల్లప్పుడూ అహర్నిశలు శ్రమిస్తా అన్నాడు, ఈ కార్యక్రమంలో ముందుగా టిడిపి నాయకులు జెసిబికి కొబ్బరికాయలు కొట్టి పూజలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , టౌన్ అధ్యక్షులు పేరుమాల్ల.మల్లికార్జున ,పుల్లలచెరువు మాజీ కన్వీనర్ శనగ నారాయణరెడ్డి .పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు , త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకల వల రాజు , పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బయ్య , కంచర్ల. సత్యనారాయణ,అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎంపీపీ దొంతా. కిరణ్ గౌడ్ ప్రసంగిస్తూ విద్య ఒక్కటే వ్యక్తిని, వ్యవస్థను మార్చగలదని చెప్పిన మహాన్ని, సమానత్వం, విద్య, స్వాభిమానం కోసం అపార ధైర్యంతో పోరాడిన మహనీయ సంస్కర్త పూలే, మహిళల విద్యకు పునాది వేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్విరామంగా కృషి చేసిన ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయి. న్యాయం కోసం ఆయన చేసిన నిరసన, మార్పు కోసం చేసిన ప్రయత్నం ఇవి ప్రతి తరానికి స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణబాయి, కందూరి గురు, వాసు, ఎంఆర్ఎఫ్ శీను, నర్రెరెడ్డి.వెంకటరెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ 21 మందికి 20,92,730 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజు యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ %ఐ% ఎల్ ఓ సి) ద్వారా 21 మందికి 20,92,730 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందచేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , టౌన్ అధ్యక్షులు పేరుమాల్ల.మల్లికార్జున ,పుల్లలచెరువు మాజీ కన్వీనర్ శనగ నారాయణరెడ్డి .పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు , త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకల వల రాజు,కంచర్ల. సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# గజగజ వణుకుతున్న మన్యం



**జి.మాడుగుల నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మన్యం చలితో గజ గజ వణుకుతుంది. గత వారం నుండి ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో మన్యంలో చలి పెరిగి పోయింది. ఉదయం 10 గంటలు అయిన సూర్యుడు కనిపించడం కష్టంగా మారుతుంది. మధ్యాహ్నం 12 గంటలకే చలి వణికిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఉష్ణోగ్రతలు మండలంలో 6.3 డిగ్రీలకు పడిపోయింది. ఉష్ణోగ్రతలు ఇలా పడిపోతుండటంతో ప్రజలు చలి దుస్తులు వేసుకుంటున్నారు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో గర్భిణీలు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.

# రెయిన్బో పాఠశాలలో జ్యోతిబా పూలే వర్ధంతి

చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులుర్పించిన కిరణ్ గౌడ్.

**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం యర్రగొండపాలెం ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక రెయిన్బో పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ దొంతా కిషోర్ గౌడ్ జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్మిక వర్గ సైతాంతిక మహోపాధ్యాయుడు ఏంగేల్స్



**యర్రగొండపాలెం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** భూస్వామిక పెట్టుబడుదారి వర్గాల దోపిడికి గురై దుర్భర జీవితాలు అనుభవిస్తున్న నిరుపేదలు రైతన్నలు శ్రామిక వర్గాల విముక్తి కోసం మార్క్సిజం సిద్ధాంత ఆయుధాన్ని అందించిన మహా ఉపాధ్యాయులు కారల్ మార్క్స యాంగిల్స్ వారిద్దరి సన్నిహిత్యం నాలుగు దశాబ్దాల అవిచ్ఛిన్నంగా కొనసాగింది స్నేహితులుగా విప్లవకారులుగా మార్క్స ఎంగెల్స్ ఆలోచన ఆచరణకు బద్ధులై వారు చేసిన కృషి ప్రపంచ మానవాళి విముక్తికి మార్గదర్శకంగా నిలిచారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య కొనియాడారు. శుక్రవారం యర్రగొండపాలెం సీపీఐ ఆఫీస్ నందు ఎంగెల్స్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పూర్ణ కంటి తిరుమలయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్రజర్ల వెంకట శివయ్య, చట్టం వీరయ్య, గంగయ్య, అంకాలు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి




**చిలకలూరిపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నందుకు కూటమిప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. 47 మంది లబ్ధిదారులకు రూ.21.61 లక్షల విలువైన నగదు చెక్కుల్ని స్వయంగా పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.జె.పి జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ ని,ఆదిద్రావి డ డైరెక్టర్ అర్జున్ రామకృష్ణ ను కలిసిన శాసనసభ్యులు గొల్లపల్లి.



**యానం నవంబర్ 28 (అఖండ భూమి):** పుదుచ్చేరిలో భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర శక్తి కేంద్రప్రముక్ రాష్ట్ర మోర్చ సమావేశంకి హాజరైన కేంద్ర బి.జె.పి జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్ సంతోష్, రాజ్యసభ సభ్యులు సెల్వగణపతి,నిర్మల్ కుమార్ సురానా లను శాసనసభ్యులు గొల్లపల్లి మర్యాదపూర్వకం కలిసి రాబోయే ఎన్నికలకు సంబంధించిన విషయాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి రాష్ట్ర స్పీకర్ సెల్వం,హోమ్ మంత్రి నమఃశివాయం,స్టేట్ బి.జె.పి అధ్యక్షుడు వి.పి రామలింగం తదితరులు పాల్గొన్నారు.... అనంతరం గొల్లపల్లి ఆదిద్రావిడ డైరెక్టర్ అర్జున్ రామకృష్ణను కలిసి అదేశాఖకి సంబంధించి పలు అంశాలు చర్చించారు. జి.ఒ నంబర్ 5 కి సంబందించి పత్రాల స్థితి(ఫైల్ స్టేటస్) శాసనసభ్యులు గొల్లపల్లి రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. పత్రాలు పునః పరిశీలనకి సంబందించిన విషయాలపై గత రెండునెలల క్రితమే పంపించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతానికి ఆర్థికశాఖలో గత రెండు నెలలుగా ఉన్నదని జి.ఒ నంబర్ 5 ఆర్థిక శాఖకి సంబందించిన అంశాలు లేనప్పటికీ కావాలనే ఆదిద్రావిడ సంక్షేమశాఖను ముఖ్యమంత్రి చేతిలో ఉన్నప్పటికీ కావాలనే జి.ఒ నంబర్ 5 సవరణ చేయడానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని స్పష్టంగా కనిపిస్తోందని దీనివెనక కొంతమంది చేతులు ఉన్నట్టు కూడా స్పష్టంగా తెలుస్తుందని గతంలో కూడా దళిత సంఘాలనాయకులు ముఖ్యమంత్రి ని కలవడానికి కూడా అడ్డంకులు సృష్టించిన సంఘటన గుర్తు చేశారు.దళితుల పట్ల ఇంత చిన్నచూపు చూడటం తగదని గొల్లపల్లి తెలిపారు. అదేవిగంగా ఆదిద్రావిడ శాఖలో ఇప్పటికే 2 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంతవరకు కనీసం భూమిపూజ కూడా చేయకుండా అడ్డుకుని రాజకీయ విబేదాలతో దళితుల పట్ల నిరంకుశ విధానాన్ని చూపిస్తున్న ముఖ్యమంత్రి వైఖరి మార్చుకోకపోతే యానంలో ఉన్న దళిత సంఘాల నాయకులు పెద్దలు ప్రజలతో కలిసి పరిపాలన అధికారి వారి కార్యాలయం ఎదుట మహాధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నన్నానని గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

## జనసేనలోనే కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు..!

క్రమశిక్షణ, నిబద్ధత చూపిన వారికి అగ్రస్థానం

రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసరావు కు అభినందనలు తెలియచేసిన బాలాజి



**చిలకలూరిపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** జనసేనలోనే కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు, క్రమశిక్షణ, నిబద్ధత చూపిన వారికి అగ్రస్థానం లభిస్తుందనటానికి జనసేనపార్టీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కల్యాణం శివ శ్రీనివాసరావు యే నిదర్శనమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కల్యాణం శివ శ్రీనివాసరావు(కేకే)ను బాలాజి శుక్రవారం కలసి అభినందనలు తెలిపారు. జనసేనపార్టీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గా , పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జనసేనపార్టీ సభలు, కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు జరగకుండా దిగ్విజయంగా విజయవంతం చేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడుతున్న నాయకుడు కేకే అని కొనియాడారు. పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు.. భవిష్యత్తు తరాలకు బలమైన నాయకత్వం అందించే వ్యూహం.. నిరంతరం పార్టీ కోసం పని చేసే వారికి భద్రత జనసేన పార్టీ ద్వారానే సాధ్యమని బాలాజి అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ కార్యకర్తలు,వీర మహిళలు పార్టీ కోసం అనేక రకాలుగా శ్రమిస్తూ, అధి నాయకుడు పవన్ కళ్యాణ్ సంకల్పాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని పేర్కొన్నారు. జనసేన భావజాలంతో కార్యకర్తలు బలపడి, భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని బాలాజి చెప్పారు.

## గార పెంట చెంచు గూడెంలోనీ ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు - 1,50,000 ఆస్తి నష్టం





**పుల్లల చెరువు నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు అర్ధరాత్రి వేళ గారపెంట గ్రామంలో కలకలం చోటుచేసుకుంది. బొజ్జ శ్రీను నివాసానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన స్థానికులను కలవరపరిచింది. ఘటన సమయం రాత్రి 12 దాటిన తరువాత జరిగిందని బాధితులు తెలిపారు.ఇంటి లోపలే చిన్నారులు నిద్రలో ఉండగా మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.అదృష్టవశాత్తు చిన్నారుల్లో ఒకరు మంటల కాంతిని గమనించి వెంటనే పెద్దలను అప్రమత్తం చేయడంతో పెను ప్రమాదం తప్పిపోయింది. ప్రాణ నష్టం ఏదీ జరగకపోయినా ఇంట్లోని బీరువా, బట్టలు, టీవీ సహా మొత్తం సామాన్లు పూర్తిగా కాలిపోయాయనీ వీటి విలువ 1,50000 వేలు ఉంటది వారు వాపోయారు.. చిన్నారులు నిద్రలోనే ఉన్నారు. ఒక్కసారి మంటలు పెరిగితే ఊహించలేని ప్రమాదం జరిగేది అంటూ ఆయన భార్య కన్నీరు మున్నీరు కార్చారు.గుర్తు తెలియని వ్యక్తులు దాడితో గ్రామం షాక్‌కు గురైంది. అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. గ్రామస్తులు మాత్రం గాటపెంట గ్రామంలో భద్రతను కట్టుదిట్టం చేయాలని,అలాగే బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారరు...

## క్లీన్ అండ్ గ్రీన్ శుభ్రత పరిశుభ్ర శిక్షణా కార్యక్రమం, ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజు, ఏవో ప్రకాష్




**ఆలమూరు, నవంబర్ 28(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ శుభ్రత పరిశుభ్రత శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజు పాల్గొన్నరు. రాజు మాట్లాడుతూ మొదటగా చేయవలసింది పారిశుధ్య కార్మికులను గౌరవించాలని, స్లీపర్స్ కి పూర్తి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు వాళ్లకు సహకరిస్తే గ్రామాల శుభ్రంగా ఉంటాయని పిలుపునిచ్చారు. మండలంలో 18 గ్రామాలు డ్వాక్రా మహిళలు శుభ్రత పరిశుభ్రత కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ గ్రామాల శుభ్రత విషయాలలో ప్రతి ఒక్కరూ సహకరించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రకాష్, వివోఏ లు, ఎస్ హెచ్ జె మెంబర్స్, ఏపీఎం సత్తిబాబు,డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల్ని దేశం గర్వించే స్థానంలో నిలపాలన్నదే లోకేశ్ ఆలోచన : ప్రత్తిపాటి

ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన విషయంలో రాజీ పడొద్దని విద్యాశాఖ మంత్రి లోకేశ్ పదేపదే చెబుతుంటారు.

నాదెండ్ల మండలం సాతులూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే అరవిందబాబు.





**చిలకలూరిపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం సాతులూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుతో కలిసి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఇరువురూ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి, కొత్తగా నిర్మించిన డిజిటల్ ల్యాబ్, తరగతి గదిని ప్రారంభించి, విద్యార్థులు.. ఉపాధ్యాయులు.. గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయంపై ఆధారపడి బతికే పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని విద్యార్థుల్ని దేశం గర్వించే స్థాయిలో తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని, పాఠశాలల అభివృద్ధికి నిధులు కావాలని కోరిన వెంటనే లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారని, విద్యార్థులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పదేపదే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

**సొంతనిధులతో విద్యార్థులకు మేలు చేస్తున్నారు..**

విద్యార్థులకు విలువలతోకూడిన బోధనతో పాటు, సాతులూరులోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు గోరంట్ల శ్రీనివాసరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. మంచి భావాలు కలిగిన మంచి ఉపాధ్యాయుడిగా ఆయన పేరుపొందారని, గతంలో కొండవీడులో పనిచేసినప్పుడు రూ.15లక్షల సొంత నిధులతో అక్కడి పాఠశాలను అభివృద్ధి చేసిన గొప్ప వ్యక్తి శ్రీనివాసరావు అన్నారు.

**విద్యారంగాన్ని లోకేశ్ తక్కువ సమయంలోనే సంస్కరించారు : అరవిందబాబు**

ప్రజలంతా ఉమ్మడిగా గతప్రభుత్వంపై గొప్ప పోరాటం చేయబట్టే.. 2024 ఎన్నికల్లో కూటమిప్రభుత్వానికి భారీ మెజారిటీ దక్కిందని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో దెబ్బతిన్న రాష్ట్ర విద్యారంగాన్ని.. మంత్రి లోకేశ్ తక్కువ సమయంలోనే సంస్కరించారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు బుచ్చ రావు, మద్దూరి వీరారెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, సాతులూరు గ్రామ నాయకులు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంపద పెంచాలన్న ఆలోచనలో భాగమే.. 'రైతన్నా మీకోసం'. ప్రత్తిపాటి




గ్రామ స్థాయిలో మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా ఉంటేనే ప్రజలకు మేలు.. వారికి న్యాయం జరుగుతాయి.

అభివృద్ధి పనులు చేసేవారికి కాస్త ఆలస్యమైనా బిల్లులు అందించే బాధ్యత నాది.

నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయాన్ని పండుగగా మార్చి, రైతులకు మేలు చేకూర్చాలన్న గొప్ప సంకల్పంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సాగు విధానాలను ప్రవేశపెట్టి, వాటిపై వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి అవగాహన కల్పించే కార్యక్రమం తలపెట్టారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం నాదెండ్ల మండలం సాతులూరు, చందవరంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. రైతుల్ని కలిసి వారితో మాట్లాడారు. పత్తి కొనుగోళ్లలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని రైతులు ప్రత్తిపాటికి తెలియచేయగా, సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్నారు. రైతుల్ని కలిసి మాట్లాడిన అనంతరం.. గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. రాష్ట్ర రైతాంగం పరిస్థితి ఈ ఏడాది బాగోలేదన్న ప్రత్తిపాటి.. తుపాన్ల వల్ల అన్నిపంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. నష్టపోయిన రైతులకు న్యాయంచేసి, రాబోయే రోజుల్లో వారి సంపద పెంచాలన్న గొప్ప ఆలోచనతోనే ముఖ్యమంత్రి రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి ...**

పార్టీలు, కులమతాలకు అతీతంగా గ్రామాలు ఐక్యంగా ఉంటే ముఖ్యమంత్రి సాధించాలనుకుంటున్న రాష్ట్రాభివృద్ధి తక్కువ సమయంలోనే సాధ్యమవుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గ్రామనాయకుల మధ్య అభిప్రాయబేధాలు ఏపార్టీకి మంచివి కావన్న ప్రత్తిపాటి, టీడీపీ శ్రేణుల్లో ఏడాదిన్నరలోనే అసంతృప్తి రావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఆలోచిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో, రాష్ట్రం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందితే మూడుపార్టీల శ్రేణులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.చంద్రబాబు కష్టం, లోకేశ్ శ్రమ, పవన్ కల్యాణ్ ఆలోచనలు గ్రహించి, మూడు పార్టీల శ్రేణులు సంయమనం తో, సహనంతో వ్యవహరించాలన్నారు. మనమధ్య అభిప్రాయబేధాలు, మనస్పర్థలు వస్తే అది వైసీపీకి లాభం కలిగిస్తుందని, దాంతో మనందరి భవిష్యత్ కు నష్టం వాటిల్లుంతనే నిజాన్ని గ్రహించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పరిస్థితి ఆర్థికంగా బాగోలేనందున అభివృద్ధిపనులు చేసేవారికి సంవత్సరంలో బిల్లులు మంజూరవుతాయని, ఎవరూ నష్టపోకుండా చూసే బాధ్యత తనదని ఈసందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, వెంకట రామిరెడ్డి, సాతులూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో ప్రజాదర్బార్‌కు జన సంద్రం

ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ %-% ఒక్కరోజే 720 ఫిర్యాదులు






**గోకవరం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో శుక్రవారం నాడు ప్రజా సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్లను నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. గోకవరంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యాలయ పరిసరాలు జనంతో కిటకిటలాడాయి. గత వైసీపీ పాలనలో పరిష్కారం కాని అనేక సమస్యలతో గోకవరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజాదర్బార్‌కు తరలివచ్చి తమ అర్జీలు, ఫిర్యాదులను ఎమ్మెల్యేకు నేరుగా అందజేశారు. ఉదయం నుంచే ప్రజలు క్యూకట్టి ఓపికగా తమ సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతి వినతిని శ్రద్ధగా వింటూ సంబంధిత అధికారులను పిలిపించి అప్పటికప్పుడే పలు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు ప్రారంభించారు.

**రాష్ట్రాభివృద్ధికి సీఎం, డిప్యూటీ సీఎం నిరంతర కృషి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో ప్రజలకోసం ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో తాను ఎప్పుడూ ముందుంటానని, ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా ప్రజాదర్బార్ వేదికను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే అధికారులు ప్రజలకు జవాబుదారులుగా ఉండాలని, ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఒక్క రోజులోనే 720 వినతులు ఈ ప్రజాదర్బార్ సందర్భంగా మొత్తం 720 వినతులు ప్రజల నుంచి అందగా, అందులో పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన ఫిర్యాదులను ప్రభుత్వ స్థాయికి పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**ప్రతి శుక్రవారం జగ్గంపేటలో ప్రజాదర్బార్**

ఇక నుంచి ప్రతి శుక్రవారం జగ్గంపేటలోని కార్యాలయంలో ప్రజా సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమితమైన స్వర్ణాంధ్ర బృందం నియోజకవర్గ సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తుందని తెలిపారు.

**ప్రజాప్రతినిధుల హాజరు**

ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, ఉంగరాల రాము, గాజింగం సత్తిబాబు, పిల్లా చంటిబాబు, కన్నబాబు, గునిపే భరత్ తదితరులు పాల్గొని ప్రజాదర్బార్‌ను విజయవంతం చేశారు.

## గుంతకల్ (అఖండ భూమి న్యూస్ )బి.ఎస్.పి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి

గుంతకల్లు పట్టణం లోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం 11 గంటలకు



**నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్): ?"** భారతదేశం లోనే మొట్ట మొదటి సామా జిక విప్లవ యోధులు, సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిబా పూలే గారి చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి, ఆ మహనీయుని 135 వ వర్ధంతి సభ పట్టణ అధ్యక్షులు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో బి. యస్. పి జిల్లా ఇంచార్జ్ బైనేని శ్రీనివాస రాజు మాట్లాడుతూ "విద్య లేనిదే వివేకంలేదు, వివేకంలేనిదే ప్రగతిలేదు, ప్రగతిలేకనే దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందడంలేదని, వీటన్నిటికీ కారణం అవిద్యయే అని ముందుగా తమ పడక గదినే పాఠశాలగా మార్చి తన భార్య శ్రీమతి సావిత్రి బాయి గారికి చదువునేర్పి భార్యద్వారా భారతమహిళా లోకానికి " అక్షరం అందించి " వెలుగులు నింపిన మహానుబావులు "మహాత్మ జ్యోతిబా పూలే గారని, మనువాదులకు, పెత్తం దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, అంటరానితనాన్ని ఖండించి, బడుగు బలహీన దళిత వర్గాల అభివృద్ధికై అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు, సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయలను రూపమాపడానికి, మహిళాల హక్కుల పరిరక్షణ కొరకు తన జీవితాన్ని ధరపోసిన విప్లవ వీరుడు మహా నాయకుడు లి"శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే" గారని వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు యం. జమిని, పట్టణ ఇంచార్జిలు యం. జె. విల్సన్ బాబు, యల్. సి. హెచ్. సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షురాలు సాజిదా బేగం,పట్టణ ప్రధాన కార్యదర్శి యస్. పరశురామ్, మండల అధ్యక్షులు నెలగొండ బోయ రామచంద్రప్ప, సాదిక్, సుభాన్, షకీల్, మెకానిక్ బాషా, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో ఈనెల 30న వందేమాతరంఏ150 పై కవి సమ్మేళనం




**ఆలమూరు, నవంబర్ 28(అఖండ భూమి న్యూస్):** బాలమందిరం(సంధిపూడి), సాహితీగోదావరి(రామచంద్రపురం)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ.భారత స్వాతంత్ర సమర నినాదం వందేమాతరం గీతం ప్రభవించి 150 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఏడాది పాటు ఉత్సవాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమరంలో రగిలించిన ఉత్తేజాన్ని ,తరాలు గడిచినా చెరగని స్ఫూర్తిని స్మరించుకుంటూ నవంబర్ 30వ తేదీన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు బాలమందిరం, సంధిపూడి, సాహితీ గోదావరి, రామచంద్రపురం సంయుక్త ఆధ్వర్యంలో కవి సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంది. ప్రముఖ రచయితలు కృష్ణశ్రీ, డా.ర్యాలి శ్రీనివాస్, గౌరీ మల్లిక్ మొదలైన కవులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారు. కవి సమ్మేళనంలో కవులు వినిపించిన కవితల్లో మూడు కవితలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను, పాల్గొన్న కవులందరికీ ప్రశంసాపత్రాలను నిర్వాహకులు అందజేయనున్నారు. విదేశీ పాలన నుంచి దేశాన్ని విముక్తం చేయడానికి జరిగిన మహోద్యమానికి స్ఫూర్తిమంత్రమైన వందేమాతర గీతాన్ని, మహోన్నత రచయిత, క్రాంతదర్శి బంకించంద్ర ఛటర్జీ గొప్పదనాన్ని స్మరించుకోవడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేశభక్తులకు, స్థానికులకు నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# కోరుకొండలో రామసేన కార్యాలయం ఘన ప్రారంభం

**హిందూ ధర్మ పరిరక్షణకు మరో బలమైన అడుగు**

**రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**





**గోకవరం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం పరిధిలో ప్రజాసేవ, హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న రామసేన సంస్థ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో కోరుకొండలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ %-% రామసేన కార్యాలయాన్ని రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం రాత్రి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభానికి ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, అనంతరం వివిధ దేవాలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కోరుకొండ ప్రాంతమంతటా ఉత్సవ వాతావరణం నెలకొంది.

**రామసేన సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం**

తర్వాత నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, కోరుకొండ ప్రాంతం ఎన్నో ప్రసిద్ధి చెందిన, విశిష్టమైన దేవాలయాలకు నిలయంగా ఉందని, అలాంటి పవిత్ర ప్రాంతంలో రామసేన కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. రామసేన ద్వారా ఇంతవరకు నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను పేద ప్రజలకు మరింత చేరువ చేయడం కోసమే ఈ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. గత మూడు సంవత్సరాలుగా గోకవరం కేంద్రంగా రామసేన సంస్థ ద్వారా ఎన్నో విశిష్టమైన సామాజిక, ధార్మిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, అయితే కోరుకొండ మండలంతో పాటు సీతానగరం, రాజానగరం, రాజమండ్రి తదితర దూర ప్రాంతాల నుంచి ప్రజలు గోకవరం వరకు రావాల్సి వస్తుండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ సౌకర్యం దృష్ట్యా కోరుకొండలో కార్యాలయాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. ఇకపై నియోజకవర్గ ప్రజలు గోకవరం రావాల్సిన అవసరం లేకుండా కోరుకొండ నుంచే అన్ని సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

**అధిష్టానం ఆదేశిస్తే బీజేపీ కార్యాలయంగా మార్పు**

ఇందులో భాగంగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఈ కార్యాలయాన్ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంగా మార్చేందుకు కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. కోరుకొండ ప్రాంతంలోని బీజేపీ నాయకులతో కలసి సమన్వయంతో పని చేస్తూ, ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రముఖ నాయకుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దడా వెంకన్న దొర, కర్రిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, వీరాంజలి, కటకం చలం, నీరుకొండ బాబ్జి, నాయుడు, మాతా సీతారాముడు, దేశాల నరేష్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, రాయపాటి సత్యనారాయణ, అన్నం చెల్లరావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, నందూరి దుర్గారావు, మందపాటి సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం





**చెరుకుపల్లి, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య . సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజలకు, రైతులకు అందిస్తున్న పథకాల పై సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 75 కిలోల ధాన్యాన్ని 1790 రూపాయలు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు నగదు 24 గంటల్లోపు చెల్లిస్తుందని రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ఎండి ఫరూకు తెలిపారు. ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యగ్రహ యోజన పథకం ద్వారా 78 వేల రూపాయలు సబ్సిడీపై సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ పోతురాజు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని, పొదుపు పథకాలను అందిస్తుందని వాటిని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సిడిపివో అనసూయ తెలిపారు. రానన్న కాలంలో సాగునీటి ,మురుగునీటి కాలువలను ఆధునికరించి పొలాలు ముంపుకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు సాగుబడికి సకాలంలో నీరు అందించే విధంగా ఆధునికరణ పనులు చేపట్టే విధంగా ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించడం జరిగిందని డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. సమావేశంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, డిప్యూటీ ఎంపీడీవో జి శ్రీనివాసన్ ,ఎంఈఓ నవీన్ కుమార్ ,వీఆర్ఏఈ నాయక్, వైద్యాధికారులు సమద్, శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీలు, సర్పంచుల పలువురు పాల్గొన్నారు. అనంతరం భట్టిప్రోలు డిప్యూటీ ఎంపీడీవోగా ప్రమోషన్ పొందిన చెరుకుపల్లి పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావును అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# మార్కాపురం జిల్లా ఆమోదానికి అసంతృప్తి వ్యక్తం



**పుల్లల చెరువు నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం ని జిల్లాగా ఏర్పాటు చేసేందుకు ఆమోదించారు . ఆమోదంలో భాగంగా మార్కాపురం జిల్లాలో దర్శిని కలపకపోవడం వలన పశ్చిమ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయమని పుల్లలచెరువు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు అభ్యర్థం అని శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పుల్లలు చెరువు మండల వైఎస్ఆర్సిపి)కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకాశంజిల్లాన అంతరాధాగమైన మార్కాపురంను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తున్నందుకు మార్కాపురం జిల్లా పరిధిలో ఉన్న వానరులకు4. ని యోజికవర్గాలతో జిల్లను ప్రకటించి ఇటు మార్కాపురం నురాని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న దర్శిని మార్కాపురంలో కలుపకుండ, ప్రకాశం జిల్లాలో కలుపడం అన్యాయం అని అన్నారు. అదే విధంగా మార్కాపురం నుండి శ్రీశైలం కు 60 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంధీ, ఈ రెండు పట్నాలను మార్కాపురంలో కలపటం చేయకపోవడంతో పట్ల వైఎస్ఆర్సిపి ఆభ్యంతరం తెలుపుతోంది. అంతేగాక మార్కాపురం నుండి దొనకొండ కేవలం 20 కిలోమీటర్లు మాత్రమే ఉన్నది ఆ దొనకొండకు ప్రకాశం జిల్లాలోనేఉంచడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నము . మార్కాపురం పెద్ద జిల్లాగా ఏర్పాటు కాబోతుండడం ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం అని వైఎస్సార్ సీపీ తరపున తెలియ చేస్తున్నాము. దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో ఉంచాలని డిమాండ్ చేస్తున్ను. వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని వెనుకబడిన జిల్లా. మార్కాపురం గానే చేయనుండడంపై అభ్యంతరం తెలుపుతున్నాము.

**గతంలో త్రిపురాంతకం, పుల్లల చెరువు, మండలాల్లోని**

14. పంచాయితీలు దర్శనియోజకవర్గంలో 200 ల వరకూ భాగంగా ఉండాగా అనంతరం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వై.పాలెం నియోజకవర్గంగా ఏర్పాటు చేయబడిందని గుర్తు చేస్తున్నామన్నారు. గర్మి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు , పరిశ్రమలు అధికంగా ఉన్నాయి వీటి ద్వారా ఆదాయం, కొత్త పరిశ్రుములు. వచ్చే అవకాశం ఉంది. యువతకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. అందువల్ల మార్కాపురంతో గతంలో అనుబంధం ఉన్న దృశ్యాలు ఈ డిమాండ్లను ప్రభత్యం, ప్రజా ప్రతినిధిలోకి పరిగణలోనికి తీసుకోవాలి. ప్రస్తుతం మార్కాపురం జిల్లా పరిధిలో మార్కాపురం, కనిగిరి, గి ఇచ్చారు, వై పాలెం నియోజకవర్గం ఎలాంటి ఆదాయం వానర్లు లేని నియోజకవర్గంగా ఉన్నాయి దర్శిని మార్కాపురం కొనసాగించడం ద్వారా మార్కాపురం జిల్లా ఆదాయ వానరులు సమకూర్చుకునే అవకాశం ఉన్న జిల్లాగా ఏర్పాటు అయితే ఈ ప్రాంతానికి ప్రయోజనంగా మారనుంది ఈ అభిప్రాయాన్ని పరిగణలోనికి ప్రభుత్వం తీసుకొని రావాలని వైఎస్సార్సీపి తరఫున పుల్లలచెరువు మండల కన్వీనర్ దోమకాలు వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు ..

## పశ్చిమగోదావరి జిల్లా వైసీపీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ముదునూరి





**ప్రత్తిపాడు,నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజు ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ,పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు అతిధులగా పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ అనుబంధ కమిటీల నియామకాలు,కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం బొత్స మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవినీతికి అలవాటు పడిందన్నారు. పేదలు వైద్యంకు ఇబ్బందులు పడకూడదని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్మాణం చేపట్టారన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు నిలబెట్టాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ,మాజీ మంత్రి తణుకు నియోజకవర్గ ఇన్చార్జ్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు,మాజీ ఉప ముఖ్యమంత్రి తాడేపల్లిగూడెం ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ,ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు,ఉండి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ నరసింహ రాజు,భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు,పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల గోపి,ఎమ్మెల్సీ కవురు శీను,ఎమ్మెల్సీ వంక రవీంద్ర, స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైల మండలంలో బూత్ కన్వీనర్ తో సమావేశాన్ని నిర్వహించిన నియోజకవర్గ అబ్జర్వర్లు

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి- మండల అబ్జర్వేర్ రాము యాదవ్**









**(శ్రీశైలం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో టిడిపి పార్టీ వెనుకబడిన ప్రాంతాలలో ఐటిఐ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహించారని శ్రీశైలం నియోజకవర్గం అబ్జర్వర్ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో కృష్ణవేణి కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన బూత్ కన్వీనర్ల శుక్రవారం నాడు సమావేశంలో పాల్గొని నియోజకవర్గ పార్టీ భారీ మెజార్టీతో గెలవడానికి కృషి చేయాలని బూత్ కన్వీనర్లకు కో కన్వీనర్లకు సూచనలు చేశారు. నియోజకవర్గ సమావేశంలో భాగంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 2024 పార్టీలో మెజార్టీ ఎక్కడ తక్కువ అయిందో ఆ బూతులు వారీగా పరిశీలించి బూత్ కన్వీనర్లకు,బూత్ కో కన్వీనర్లకు, కె ఎస్ ఎస్ నెంబర్లకు సమావేశాన్ని నిర్వహించి ఎక్కడ లోపం ఉందో తెలుసుకొని ఆ బూతు లో సమస్యలను పరిష్కరించి మెజార్టీతో పార్టీని పూర్తిస్థాయిలో గెలిపించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల మండల సమన్వయకర్త వై యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నాగల్ల సురేష్ ముఖ్య నాయకులు, క్లస్టర్లు,యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు,కె.ఎస్.ఎస్. సభ్యులు,తదితరులు పాల్గొని మరియు కార్యకర్త ప్పాల్గొని క్షుణ్ణంగా అబ్జర్వర్లు చెప్పే మాటలు వింటూ పార్టీకి చేయవలసిన కార్యక్రమాలను అబ్జర్వర్లు వీరికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## ప్రతి ఇంటికి ఉపాధి హామీ పథకం తో పని దినాలు కల్పించాలి

**ఎంపీటీసీ బిడిజనా అప్పారావు.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మహాత్మ గాంధీ జాతీయ ఉఫాధి పథకం ద్వారా పంచాయితీలో ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజుల పనిదినాలను కల్పించాలని ఎంపీటీసీ బిడిజాన అప్పారావు, సర్పంచ్ ఉల్లి నర్శమ్మ,మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు లు అన్నారు. కొయ్యూరు మండలం గదబపాలెం పంచాయితీ లో శుక్రవారం ఎన్ ఆర్ జిఎస్ పథకం ద్వారా 25-26 ఏడాది లో చేపట్టే కొత్త పనులపై గ్రామ సభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఉల్లి నర్శమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎంపీటీసీ అప్పారావు మాట్లాడుతూ అన్నీ గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ (ఇంటికి) పని కల్పించాలని తీర్మానించాలని, వంద రోజుల పని దినాలే కాక 150రోజుల పాటు పనులను కల్పించాలని అన్నారు. రైతులకు ఉఫయోగ పడే విధంగా అన్నీ పనులను ప్రతిపాధించాలనిసర్పంచ్ కోరారు. ఈ గ్రామ సభ లో మాజీ సర్పంచ్ సూరిబాబు, పలువురు పెద్దలు అభిప్రాయాలను వెల్లడించారు. పనులు చేపట్టే భూమి డాక్యూ మెంట్స్ ను విఆర్పి, మేట్ల కు,అందజేయాలని కోరారు. ఈ సభలో టి ఏ చిలుకుబాబు, కార్యదర్శి రాంబాబు, పేసా కార్యదర్శి రామూర్తి, పెట్ల గాంధీ, దారకొండ, నూకరాజు, విఆర్పీ లు చిరంజీవి, ప్రేమ, మర తలుపులు, మత్యకొండ, నాగేశ్వరావు, బుల్లిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొయ్యూరు మండల సర్వ సభ్య సమావేశం.




**కొయ్యూరు, అల్లూరు జిల్లా నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల సర్వ సభ్య సమావేశం మండల అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో నేడు (శనివారం) నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీవిడి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించే ఈ మండల సర్వ సభ్య సమావేశానికి కొయ్యూరు మండల పరిధిలో ఉన్న ఎంపీటీసీలు, ఎంపీపీ, సర్పంచ్ లతో పాటు మండల శాఖ ఇంజినీరింగ్ అధికార్లు, ఇతర శాఖల అధికారులు,సచివాలయం కార్యదర్శులు తమ నివేదికలతో, విధిగా హాజరు కావాలని ఎంపీడీవో ప్రసాద్ ఈ ప్రకటనలో తెలిపారు.

## నందికొట్కూరులో జ్యోతిరావు పూలే వర్ధంతి..

**పూలే ఆశయాలు నేటికీ సజీవమే పిక్కిలి వెంకటేశ్వర్లు..**



**నందికొట్కూరు నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి షేక్షావలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూలే కులవివక్ష, లింగ అసమానత, అంటరానితనాలపై పోరాడిన మహానేత అని గుర్తుచేశారు. మహిళా విద్యకు మార్గం సుగమం చేసిన పూలే ఆశయాలను అనుసరించాలన్నారు. సమాజంలో సమానత్వం నెలకొనే వరకూ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో గ్రీవెన్సెస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయసూర్య పాల్గొనడం..

**జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే..**



**నందికొట్కూరు నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడ్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్సెస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. తదుపరి ప్రజల నుంచి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే, సమస్యలను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బొబ్బర్లంక పల్లంకూరు ప్రధాన పంట కాలువలో చెత్త తొలగింపు




**కాట్రేనికోన నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** బొబ్బర్లంక పల్లం కురు ప్రధాన పంట కాలువలో చింతపల్లి లంక వద్ద చెత్త తొలగింపు పనులను శుక్రవారం ప్రారంభించారు. వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. రబీ పంటకు సంబంధించి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని చైర్మన్ పేర్కొన్నారు. పంట కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి సరఫరాకు అడ్డంకిగా మారుతుందన్నారు. దీనిలో భాగంగా కాలువలో అడ్డంకిగా ఉన్న చెత్తాచెదారాన్ని చివరివరకు తొలగిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ రబీ పంటకు సంబంధించి నీటి సరఫరా విషయంలో సమావేశం ఏర్పాటు చేశారని, వారి ఆదేశాల మేరకు తీసుకోవలసిన చర్యలు త్వరలో తెలియపరచుతామని చైర్మన్ వివరించారు.

## ధాన్యం సంరక్షణకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు

**రైతులు సద్వినియోగం చేసుకోవాలని**

**జిల్లా కలెక్టర్ వాసుదేవ వినోద్ కుమార్**



**చెరుకుపల్లి, నవంబర్ 28 ( అఖండ భూమి న్యూస్ ) :** రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలుకు, ధాన్యం సంరక్షణకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ %ణతీ%.వాసుదేవ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద నుండి ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగులను రైతులకు సంతృప్తికర రీతిలో సేకరించాలని వారికి ధాన్యం తాలూకు నగదును ప్రభుత్వం నుండి సకాలంలో పొందే విధంగా చొరవ చూపాలని సూచించారు. ప్రస్తుత వాయుగుండం తుఫాను రిత్యా రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పులిన్ పట్టాలను అందుబాటులో ఉంచి రైతులకు సౌకర్యాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సౌకర్యం కొరకు మరిన్ని టార్పులిన పట్టాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. సమావేశంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని ,అగ్రికల్చర్ ఏవో ఎండి ఫరూక్, అధికారుల తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా దర్బార్ లో ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ

**ప్రజా దర్బార్ ఫిర్యాదులపై ఉన్నత అధికారులు ఆదేశాలు చేసిన ఎమ్మెల్యే**



**ప్రత్తిపాడు నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం ఎం.కొత్తూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, వారి సమస్యలను వెల్లడించారు. వచ్చిన ఫిర్యాదులలో అధిక శాతం సమస్యలను ఎమ్మెల్యే సత్య ప్రభ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. వేదిక నుండి పరిష్కారం కాని అంశాలను అతి త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే సత్య ప్రభ పలువురు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మరియు కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా సర్కారిసేవగాఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## శ్రీ స్వామి అమ్మవార్లకుఊయలసేవ




**శ్రీశైలం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## పరీక్ష కేంద్రం మంజూరు చేయాలనీ కలెక్టర్ కు దరఖాస్తు

డిఈఓను కలసిన జీనబాడు టీడీపీ నాయకులు.

పరీక్ష కేంద్రం మంజూరుకు కలెక్టర్ హామీ ఇచ్చారు

-గండి సురేష్,టీడీపీ, పంచాయతీ అధ్యక్షులు,





**అనంతగిరి, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం జీనబాడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాధమికొన్నత పాఠశాల (బాలికల)లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని పంచాయతీ టిడిపి అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,గండి సురేష్,కె. చంటి శుక్రవారం జిల్లా కలెక్టర్ ని కలసి వినతి పత్రం అందించారు, అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారిని కూడ కలసి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో మారుమూల పినకోట, జీనబాడు పాఠశాలలో సుమారు 150 పైబడి పదవ తరగతి విద్యార్థులు ఉన్నారన్నారు, ప్రతి సంవత్సరం ఈ రెండు స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సుమారు100 కి.మీ దూరంలో ఉన్న శివలింగపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు హాజరు అవుతున్నారని తెలిపారు, పరీక్షల సమయంలో అక్కడున్న 15 రోజుల్లో వసతి సౌకర్యాలు అందగా అనేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, అలాగే విద్యార్థినిలు మరి ఎక్కువగా అనేక ఇబ్బందులు పడుతున్నట్టు వారు తెలిపారు, సంబంధించిన అధికారులు జీనబాడు బాలికల పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్య పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.

## చిలకలూరిపేట లో వ్యభిచారం నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్...




**చిలకలూరిపేట నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని గుండయ్యతోట కు చెందిన మన్నేపులి సుధా లక్ష్మి నరసరావు పేట రోడ్డులోని బ్యాంక్ కాలనీలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు అర్బన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు అర్బన్ సీఐ పి రమేష్ వారి పోలీస్ సిబ్బంది తో మధ్యవర్తులు సమక్షంలో సదరు ఇంటిపై దాడి చేసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న మన్నేపులి సుధా లక్ష్మి ని, వ్యభిచారం చేయడానికి వచ్చిన శ్రీగిరి రాజు ఉమా మహేశ్వరరావు ని, షేక్ మొహిద్దిన్ షరీఫ్ ని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు

## శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా మనోజ్ రెడ్డి మరియు వారి శిష్య బృందం, హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, శివ తాండవం, అర్థనారీశ్వరం నమామ్యహ%శీ% కంజదళాయతాక్షి, శివాష్టకం, అంబాష్టకం తదితర గీతాలకు స్నేహలత, శివానీ, లక్ష్మీ, అక్షయ, ధాత్రి, శ్రావ్య, కల్యాణి తదితరులు నృత్యప్రదర్శనచేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## దిగువ ధారపల్లి గ్రామంలో 2.5 కి.మీ బిటి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఎమ్మెల్యే సత్య ప్రభ






**ప్రత్తిపాడు నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం దిగువ దారపల్లి గ్రామంలో 2.5 కి.మీ బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన ఘనంగా జరిగింది. గౌరవ లోక్‌సభ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్య పరిష్కార దిశగా ముందడుగు పడిందని తెలిపారు. ఈ రహదారి పూర్తయితే వ్యవసాయం, విద్యా ,వైద్య తదితర సంబంధిత రాకపోకలు కొనసాగించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గిరిజన గ్రామానికి, రోడ్డు నిర్మాణాలు చేపట్టి, రహదారి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు రూ. 1.95 కోట్లు వ్యయంతో చేపట్టిన ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మరియు కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# స్వయం ఉపాధి కల్పనలో నేటి యువత ముందుండాలి... ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్








**వెల్దుర్తి నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్) :** నేడు మనుగడ కోసం జీవిత పోరాటంలో స్వయం ఉపాధి కల్పించుకోవడంలో నేటి యువత ముందుండాలని మాజీ ఎంపీపీ టిడిపి ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తి పట్టణంలోని తన స్వగృహం నందు శ్రీగిరి గోవర్ధన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నివాభూప హెల్త్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ షహనాజ్ తో సమావేశం నిర్వహించారు. హెూమ్ టు హెూమ్ జాబ్ మేళా కార్యక్రమంలో మహిళలు మరియు పురుషులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఇన్సూరెన్స్ కలిగి ఉంటే ప్రతి కుటుంబానికి ఎంతో అండగా ధీమగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ ఇన్సూరెన్స్ కంపెనీలో భాగంగా ప్రతి యువత పాల్గొని వారి యొక్క జీవితాలను సుఖమయం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ కంపెనీలో చేరాలనుకునే వారు రూ 500 రూపాయలు కట్టి సభ్యత్వం ద్వారా కోడు తీసుకొని ట్రైనింగ్ ద్వారా ప్రారంభం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కంపెనీ ట్రైనింగ్ లో భాగంగా హెూమ్ టు ట్రైనింగు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ లో ఎవరు కూడా పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం లేదని జీరో పెట్టుబడి నుండి మన జీవితాన్ని లక్షల నుండి కోట్ల వరకు బిజినెస్ ను రీచ్ అవ్వచ్చని తెలిపారు. ప్రతి ఒక్క నిరుద్యోగులు ఈ కంపెనీలో కోడ్ తీసుకొని బిజినెస్ మొదలు పెట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి మార్క్సిజమే ప్రత్యమ్నాయం




**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** మార్క్సిస్టు సిద్ధాంత పితామహుడు కారల్ మార్క్స్ కు అత్యంత సన్నిహితుడు, మార్క్స్ భావజాల భాగస్వామి ఫ్రేదరిక్ ఎంగెల్స్ (28 11 1820, 5 ఆగస్టు 1895) 23వ జయంతి సందర్భంగా ఆయనకు పీడిత ప్రజల తరఫున విప్లవ జోహార్లు. ఎంగిల్స్ ఖుషి ఆదర్శప్రాయం. ప్రపంచవ్యాప్తంగా విద్య, వైద్యం, ఆరోగ్యం ప్రభుత్వ రంగంలో ఉండడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటో, ప్రభుత్వ రంగంలో లేనిపక్షంలో ప్రజల ప్రాణాలకు ఏర్పడే ముప్పు ఏమిటో, కోవిడ్ మహమ్మారి హెచ్చరిస్తోంది. విద్య వైద్యం, ప్రభుత్వమే నిర్వహించాలని తన 27వ ఏటనే కమ్యూనిజం సూత్రాలు, రచనలో ఒక అంశంగా ప్రతిపాదించిన ఫ్రేదరిక్ బ్యాంగిల్స్ 23వ జయంతి సంవత్సరమిది, ఆయన పరిశోధించి రూపొందించిన సిద్ధాంత విషయాలను నేటితరం యావత్తు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జర్మనీలో పరిశ్రమలు, పెట్టుబడిదారీ విధానం వేగంగా పెరుగుతున్న 18వ శతాబ్ద రోజులవి, 1820 నవంబర్ 28న బార్మేన్ నగరంలో ఒక బట్టల మిల్లు యజమాని తొలి సంతానంగా ఎంగెల్స్ జన్మించాడు. తన చదువు పూర్తి చేసుకున్న రోజు నుండి మరణించే వరకు కార్మిక వర్గం బాధలు పోగొట్టేందుకు, సమాజం ఉన్నతంగా ఉండేందుకు జరగాల్సిన మార్పుల గురించి విశేషంగా కృషి చేశారు. సిద్ధాంతం, ఆదరణ నేలపింపుగా ఎంగెల్స్ జీవితం మనకు కనబడుతుంది. ఎంగెజ్ 1839, 42 సంవత్సరాల మధ్య కాలంలో 50 వ్యాసాలు, రాజకీయ, సాహిత్య విమర్శకుడిగా పత్రికలకు రాశారు. 1843లో రాజకీయ అర్థశాస్త్ర విమర్శ, ఒక రేఖ చిత్రం అనే వ్యాసాన్ని రచించారు. 1845 లోనే ఎంగెజ్ ఇంగ్లాండ్ లోని వివిధ నగరాలలోని కార్మికుల పరిస్థితులను, అక్కడి స్థితిగతులను అధ్యయనం చేసి, ఇంగ్లాండులో కార్మికుల పరిస్థితి అనే గ్రంధాన్ని రచించారు. మార్క్స్, ఎంగెల్స్ ఇద్దరు కలిసి పవిత్ర కుటుంబం అనే గ్రంధాన్ని 1846లో ప్రచురించారు. వ్యక్తి ముందా, సమాజం ముందా అనే దానికి సమాజమే ముందు అనే రుజువులతో సహా వారు వివరించారు. 1847లో కమ్యూనిస్టు లీగ్ తీర్మానం మేరకు మార్క్స్, ఎంగెల్స్ %శ్రీబ% కమ్యూనిస్టు ప్రణాళిక రచన బాధ్యతలను తీసుకున్నారు. అందుకోసం యంగ్ గర్ల్స్ తన అభిప్రాయాలను కమ్యూనిస్టు సూత్రాల పేరుతో ప్రశ్నలు, సమాధానాలు రూపంలో కమ్యూనిస్టు లీగుకు అందించారు. అనంతరం మార్క్స్ తో చర్చించిన అనంతరం అందులోని విషయాలను మార్పులు చేర్పులతో కమ్యూనిస్టు ప్రణాళికగా తయారు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వందల భాషలో, నేల ముద్రలతో అత్యంత ప్రభావం చూపిన రచన అది. ఇతి బాధలు లేని సమాజ అవసరం, అందుకు కార్య కారణాలు వివరించేందుకు జర్మన్ సిద్ధాంత సంపుటి గ్రంధాన్ని మార్క్స్ తో కలిసి ఎంగిల్స్ రాశారు. దీనితో మానవుడి చైతన్యం, అస్తిత్వంలో అస్తిత్వం యొక్క ప్రాధాన్యతను వివరించారు. తత్వ శాస్త్రానికి శ్రామిక వర్గానికి అవినాభావ సంబంధంతోనే రెండు అభివృద్ధి చెందుతాయని నిర్ధారించారు. హెగెల్ గతి తార్కాన్ని బలపరుస్తూనే ఆయన ప్రతిపాదించిన అఖండ భావం పేరా భావ భాగాన్ని ఖండించిన ఎంగెల్స్ దేవుడు మనిషిని సృష్టించలేదు, మనిషే దేవుడిని సృష్టించాడు అని చెప్పి భౌతిక వాదాన్ని సంపూర్ణతంగా నిలిపేందుకు కృషి చేశారు. ఇదే గతి తార్కిక, చారిత్రక భౌతిక వాద సూత్రాలు రూపొందించడంలో ముఖ్య ఘట్టం. 1845 నుండి 1870 వరకు యూరప్ అంతటా సాగిన ప్రజా, కార్మిక తిరుగుబాట్లు ప్రపంచానికి ఎంగెజ్ తన వ్యాసాలు, రచనల ద్వారా తేటతెల్లమ్ చేశారు. జర్మనీలో 1848, 49 లలో జర్మనీలో రైతాంగ విప్లవం జరిగింది. 300 సంవత్సరాల క్రితం జర్మనీలో జరిగిన రైతు యుద్ధం పేరుతో విప్లవం జరిగింది. రెండింటికీ పోలికలు, తేడాలు ఉన్నాయి. 1850లో జర్మనీలో రైతాంగ యుద్ధం ఎంగిల్స్ రచించారు. 1857లో పర్షియా, చైనా అన్న వ్యాసంలో విదేశీ దాడికి వ్యతిరేకంగా చైనా ప్రజానికం ప్రతిఘటన నానాటికి పెరగడాన్ని ఆయన నొక్కి చెప్పారు. 1870, 71 నాటికి ఫ్రాన్స్, రష్యా యుద్ధాన్ని గురించి ధారావాహికంగా అనేక వ్యాసాలు రాసి, మంచి జర్నలిస్టుగా ప్రాచుర్యం పొందారు. 25 సంవత్సరాలు కృషిచేసిన కారల్ మార్క్స్ రచించిన పెట్టుబడి, (దాస్ క్యాపిటల్) 1867లో విడుదల అయ్యింది. దాని రూపకల్పనలో అనేకసార్లు ఇరువురు చర్చించి తుది మెరుగులు దిద్దారు. 1870వ దశాబ్దంలో జర్మనీలో అద్దె ఇళ్ల సమస్య ముందుకు వస్తుంది, దానిపై జరిగిన చర్చలలో ఎంగెల్స్ అనేక వ్యాసాలు రాశారు. పెట్టుబడిదారి విధానంలో ఇంటి సమస్య పరిష్కారం కాదని ఎంగెల్స్ స్పష్టంగా వివరించారు. 1871లో మానవజాతి చరిత్రలో మొదటి కార్మిక వర్గ తిరుగుబాటు పారిస్ నగరంలో జరిగింది. కార్మికులు అధికారంలోకి వచ్చారు. దాన్ని 72 రోజులలోనే రాజులు, పెట్టుబడిదారులు కూలగొట్టారు. వేలమంది విప్లవకారులు హత్య చేయబడ్డారు. పారిస్ కమ్యూని వివరాలు, దాని అనుభవాలు, గుణపాటాలను మార్క్స్, ఎంగెల్స్ సంయుక్తంగా కలిసి ఒక రచన ద్వారా స్పష్టంగా తెలిపారు. కార్మిక వర్గం విప్లవం ద్వారా అధికారంలోకి రావడం మాత్రమే చాలదని, పాత రాజ్యాంగ యంత్రాన్ని సమూలంగా రద్దు చేయాల్సిన అవసరాన్ని ఇరువురు సిద్ధాంతికరించారు. కార్మిక వర్గం కర్షకులతో కలిసి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆ రచనలలో వివరించారు. ఈ పుస్తకం ఎంతో ప్రాచుర్యం పొందింది. పెట్టుబడి గంధం మొదటి సంపుటి కంటే ఈ పుస్తకం ద్వారానే వారికి ఎక్కువ ప్రజాధరణ వచ్చింది. 1872 లో ప్రకృతి, గతి తర్కం రచించారు. అందులో మన మెదడు, రక్త మాంసాలు ప్రకృతిలో భాగమేనని అన్నారు. ప్రకృతి పై యుద్ధం శత్రువులపై దండయాత్రలా ఉండకూడదని, ప్రకృతి సూత్రాలను తెలుసుకొని వాటిని సరిగ్గా అన్వయించాలని నొక్కి చెప్పారు. సైన్యోన్మాదం వలన ప్రజల సంక్షేమానికి వెచ్చించవలసిన ఖర్చులు దెబ్బతీస్తుందని 1877లోనే ఎంగెజ్ తన రచనల ద్వారా చాటిచెప్పారు. రాబోయే రెండు ప్రపంచ యుద్ధాలకు చెందిన ప్రతిపాదనను కూడా తన రచనలో ఆయన స్పష్టంగా హెచ్చరించారు. 1870 8లో యాంటీ డ్యూరింగ్ పుస్తకాన్ని రచించారు. యుద్ధానికి, సైనిక శాస్త్రానికి సంబంధించిన మార్క్సిస్టు ప్రతిపాదనలను క్రోడీకరించి ఇందులో పొందుపరిచారు. ప్రకృతి విజ్ఞాన శాస్త్ర అధ్యయన క్రమంలో తను సాధించిన తొలి ఫలితాలను ఎంగెల్స్ వివరించారు. చారిత్రక ఘటనలలో ఇలా అయితే గతి ఆర్థిక సూత్రాలు కనిపిస్తాయో, అలాగే ప్రకృతిలో మార్పులలో కూడా గతి తార్కిక నియమాలు ఉంటాయని నిరూపించారు. 1880లో సోషలిజం ఊహాజనితం, శాస్త్రీయ గ్రంథంలో ఒక్క పోరాటం, విప్లవకర మార్పులు లేకుండా పెట్టుబడిదారీ విధానం రద్దు చేయడం సాధ్యం కాదు అని నొక్కి వక్కాణించారు. వానరుడు నరుడుగా మారిన క్రమంలో శ్రమ పాత్ర ఎంగిల్స్ రచించారు. మనిషి మెదడు పరిణామ క్రమంలో వేగంగా అభివృద్ధి చెందడానికి తమతో పాటు ఆహారం తయారీలో నిప్పును ప్రయోగించడం ఎలా ఉపయోగపడిందో ఎంగెల్స్ సవివరంగా వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ మానవుడి నుంచి శ్రమను వేరు చేయడానికి ప్రయత్నిస్తుందని తన రచనల ద్వారా నిరూపించారు.ఆ క్రమంలోనే నిరుద్యోగం పెరుగుతుందని నేటి పరిస్థితిలకు అన్వాయించి నాడే రచించారు. ఈ క్రమం శాశ్వతం కాదని తిరిగి మానవుడు శ్రమ విడదీయలేని తీరులో కలిసిపోయి శ్రమైక జీవన సౌందర్య వ్యవస్థ ఏర్పడడం తధ్యమని బలమైన విశ్వాసాన్ని తన రచన ద్వారా ప్రకటించారు. డార్విన్ జీవన పరిణామ సిద్ధాంతం, మోర్గాన్ రాసిన పురాతన సమాజంలో నిర్ధారణలను వినియోగించుకొని కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగ యంత్రాంగం అనే గ్రంధాన్ని 1884లో ఎంగెల్స్ రచించారు. స్త్రీల మీద పురుషాధిపత్యం సమాజంలో ఏ విధంగా ఎలా పాతుకుపోయిందో వివరించారు. నిజమైన ప్రేమతో తప్ప స్త్రీ పురుషులు కలవడానికి ఉన్న ఆర్థిక కారణాలు ఎప్పుడు తొలగిపోతాయో అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎంగెల్స్ తన రచనల్లో వివరించారు. కారల్ మార్క్స్ మరణం అనంతరం పెట్టుబడి గ్రంథం 2, మూడు భాగాలను మార్క్స్ ఆచరణను పూర్తిగా తీసుకొని, ఆయన ఆలోచనలు, ప్రతిపాదనల రూపంగా ఎంగేల్స్ కృషితోనే ప్రచురించబడ్డాయి. ఇంగ్లాండ్, బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్ మరియు యూరప్ లలోని వివిధ దేశాలలో 1844 నుండి 1850 వరకు తిరుగుబాట్లు జరిగాయి. ఎంగేల్స్ ప్రత్యక్షంగా తుపాకీ పట్టుకొని కొలోన్ లో భారీ కేడ్ల వద్ద పోరాటంలో పాల్గొన్నారు. ప్రభుత్వాలు పెట్టిన అనేక కేసులను ఆయన ఎదుర్కొన్నారు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఏర్పాటులో కారల్ మార్క్స్ తో పాటు చురుకైన పాత్రను ఆయన పోషించారు. మార్క్స్ మరణం అనంతరం వివిధ దేశాలలోని కార్మిక, కమ్యూనిస్టు ఉద్యమ నేతలతో సలహాలు, సంప్రదింపులు జరిపి వారికి అనేక రకాలుగా సహకారం అందించారు. 1895 ఆగస్టు 5న ఎంగిల్స్ తన 75వ ఏట లండన్ లో మరణించారు. పెట్టుబడి దారి సమాజంలో పెట్టుబడిదారుడు కార్మికులతో అంగీకారానికి రాలేక పోతే, ఆది తన పెట్టుబడి మీద బతకగలడు. కార్మికుడు అలా చేయలేడు. అతనికి బతకడానికి కూలి మాత్రమే ఉంది. కనుక అతను ఎప్పుడు, ఎక్కడ, ఏ షరతుల మీద పని సంపాదించుకోగలిగితే అప్పుడు, అక్కడ, చిరతుల మీద పనిని తీసుకోవాలి. ప్రారంభంలోనే కార్మికుడు ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నాడు. అతనికి ఆకలి అనే భయంకరమైన అసౌకర్యం ఉంది. యాంత్రిక శక్తిని, యంత్రాలను నూతన వృత్తులను ప్రయోగించడం, అప్పటికే వాటికి గురైన వృత్తులలో యంత్రాల విస్తరణ, మెరుగుదలలు అంతకంతకు ఎక్కువ చేతులను నిరుద్యోగులుగా చేస్తూ ఉంటాయి. ఈ తొలగింపబడిన చేతులు పెట్టుబడి ఉపయోగాలు నిజమైన రిజర్వు పారిశ్రామిక సైన్యంగా ఏర్పడతాయి. ఈ రిజర్వు సైన్యంలోని చివరి పురుషునికి, స్త్రీకి, లేదా బాల బాలికలకు పని దొరికిందాకా ఈ సైన్య పోటీ వేతనాలను తగ్గించి ఇస్తుంది. నేటి పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను దాదాపు 200 సంవత్సరాల క్రితమే కళ్లకు కట్టినట్లు రచించిన మార్క్స్, ఎంగేల్స్ రచనలను నేటి పరిస్థితులకు అన్వయించుకుని, కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలి.....

## చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్లారెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రతిరోజు స్నానం చేయాలని, శుభ్రమైన, ఎండలో ఆరేసిన దుస్తులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజన వంటలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి, హెచ్ఈ ఓ జనార్దన్ రెడ్డి, ఏఎన్ఎం ఇందిరా, సంయుక్త, ఆశవర్కర్ లావణ్య, ఉపాధ్యాయులు మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఖాజా, దత్తాత్రేయ, శివ ప్రసాద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## సౌత్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ లో గెస్ట్ లెక్చర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** సౌత్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీలో గెస్ట్ లెక్చరర్ లో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.దిమే రాజారెడ్డి ."చరిత్ర , నాణేలు "పైన బోధన (లెక్చర్) నిర్వహించారు వక్త రాజారెడ్డి మాట్లాడుతు. నాణేలు చరిత్ర నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించాయి అని, శాతవాహన నాణేల గురించి వివరించారు. శాతవాహనులు తెలంగాణ ప్రాంతానికి చెందినవారు అని నిరూపించడం లో నాణాల పాత్ర ఉందని శాతవాహన నాణాలు చాలా వరకు తెలంగాణ కి చెందిన కోటిలింగాల,పెద్ద బంకూరు, కొండాపూర్ ఫనిగిరిలో లభించినవి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిది తో పాటు ప్రిన్సిపాల్ ప్రో. సుధాకర్ గౌడ్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ డా.బి. అంజయ్య, డా. పోతన్న, వై. వెంకటరెడ్డి, డా.మహిపాల్ ,యితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 29-11-2025

## సొంతగూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు....



**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో బిఆర్ఎస్ పార్టీలో జోరుగా చేరికలు జరుగుతున్నాయి. ఆ క్రమంలో భాగంగా శుక్రవారం నాడు మండలంలోని సాయి గూడెం గ్రామానికి చెందిన ముదపాక దానమ్మ నరసయ్య, ఎండి మార్బుల్ లు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ల సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడానికి జీర్ణించుకోలేక అనేకమంది తిరిగి గులాబీ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సర్పంచు ఎన్నికలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాలరాజు, వార్డు అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, మాజీ వార్డు అధ్యక్షులు కొండ చంద్రారెడ్డి, పాల ఉత్పత్తి ధరల సహకార సంఘం చైర్మన్ ఓదరి రాములు, ముదపాక స్వామి, శ్రీను, గోవిందు, బిక్షపతి, ముధపాక సూరి, ముత్యం, రామచందర్, తదితరులు పాల్గొన్నారు...

## నేడు జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

బిఆర్ఎస్ నాయకుల పిలుపు...

**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలేరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వారు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అన్నారు.....


## నియోజకవర్గంలోని అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కైవసం చేసుకుంటాయి....

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల జోష్యం....



**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఎన్నికలో ఆలేరు నియోజకవర్గంలోని అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షలతో కలిసి కైవసం చేసుకుంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య జోష్యం చెప్పారు. శుక్రవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కుటుంబ సభ్యులుగా కలుపుకుంటూ పోతున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చి, అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు ప్రజా ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని వివరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలో ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజలు ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించి, పార్టీ శ్రేణులను సన్నద్ధం చేశామని తెలిపారు. తమతో కలిసివచ్చే సిపిఐ, సిపిఎం పార్టీలను కలుపుకొని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాల సిద్ధంగా ఉన్నాయని చెప్పారు....

## ప్రభుత్వ విప్ సమక్షంలో మంతపురి నుండి బీర్ల అయిలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ శ్రేణులు...





**ఆలేరు నవంబర్ 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి, బొమ్మలరామారం మండలానికి చెందిన బిఅరెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంతపురి గ్రామానికి చెందిన పసుల సతీష్ రెడ్డి బిఅరెస్ పార్టీ నుండి 50 మంది అనుచరులతో కాంగ్రెస్ లోకి చేరారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన గుర్రాల లక్ష్మ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు..ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా చేరిన వారిని పూర్వపు పార్టీ నాయకులు సమన్వయం చేసుకొని, పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## స్థానిక సంస్థల ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి....





**ఇబ్రహీంపట్నం నవంబర్ 28.(అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గల గ్రామపంచాయతీలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మంచాల మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శు క్రవారం నాడు దండేటికర్ సర్పంజి గార్డెన్ లో జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ఆయన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి హాజరై మాట్లాడుతూ పార్టీ శ్రేణుల అభివృద్ధి కోసం చేయాల్సిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మంచాల మండల పార్టీ అధ్యక్షులు, చీరాల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## బెల్లంపల్లి ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గానినికి అధ్యక్షునిగా మహమ్మద్ గౌస్ బాయ్ ఎన్నిక





**బెల్లంపల్లి నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సుమారుగా 50 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. వారు మహమ్మద్ గౌస్ భాయ్ ని అధ్యక్షునిగా,ఉపాధ్యక్షుడిగా షేక్ ఫైన్, కోశాధికారిగా మేడిపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శిగా అస్లాం మహమ్మద్,షేక్ బాబా సహాయ కార్యదర్శిగా,ఆసంపల్లి గోపి న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ లను ఏకగ్రీయంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ భాయ్ మాట్లాడుతూ...ఫ్రూట్ పర్సెంట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అయన తెలిపారు.రోడ్డు విస్తరణలో షాపులు,తోపుడు బండ్లు కోల్పోయిన ఫ్రూట్ వ్యాపారులకు తగు స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని ఆయన కోరారు.తన నియామకానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషి చేసిన ప్రతి సభ్యులకి గౌస్ కృతజ్ఞతలు తెలియజేసారు...

## వరి కొయ్యలను కాల్చడం వలన అనేక దుష్పరిణామాలు కలుగుతాయి...

రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు....








**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** రైతులు తమ వరి పంటను కోచిన అనంతరం కాల్చడం వలన కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వరి కొయ్యకు నిప్పు పెడితే భూసారాన్ని కోల్పోతుందని అన్నారు. భూసారం కోల్పోవడం వలన ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుందని చెప్పారు. భూమిలో ఉండే కోటాను కోట్ల సూక్ష్మజీవులు మంట పెట్టడం వల్ల చనిపోయి భూములు నిస్సారంగా మారుతాయని తెలిపారు. పొగ వలన గాలి కలుషితం అయి, శ్వాస కోస వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. రైతులు వరి కొయ్యలను దుక్కిలో కలియదున్ని, కొయ్యలు కూలిపోవడానికి సింగల్ సూపర్ ఫాస్ట్ ను వాడినట్లయితే భూములు సారవంతమై కార్బన్ పదార్థం పెరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓ సాకేరా, ఎఫ్ పి ఓ డైరెక్టర్ స్వామి, మహేష్, మంజుల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా లైసెన్సులు తీసుకునే వాహనదారులకు సలహాలు సూచనలు ఇస్తున్న

- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం పుల్లయ్య

- అమ్మ జన్మనిస్తుంది హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది

- పరిమితికి మించి ప్రయాణం మీ ప్రమాదంప్రాణాలకే ప్రమాదం



**భద్రాచలం, నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో ఉన్న వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం భద్రాచలం వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం పుల్లయ్య కొత్తగా డ్రైవింగ్ లైసెన్సులు తీసుకునే వాహనదారులకు వాహనాలను నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ క్రమంలోని ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలి పరిమితిని మించిన ప్రయాణికులను రోడ్డు దాటే ముందు ఒక్క క్షణం ఆగి ఇరువైపులా వాహనాలు వస్తున్నాయా లేదా అని చూసుకోవాలని ఇరుకు వంతెనలు ఉన్నచోట వాహనాలను ఓవర్టేక్ చేయరాదని ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఒక నైజమానులు ఫిట్నెస్ ఉన్న వాహనాల మాత్రమే రోడ్లపై నడపాలని పాఠశాలలు దేవాలయాల వద్ద నెమ్మదిగా వాహనాలను నడపాలని వాహనదారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మొండి వీరన్న తాండా లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు జరుగుతున్న వరి నమూనాలను స్వయంగా తనిఖీ చేసి మాయిశ్చర్ శాతం (తేమ స్థాయి) ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి మాయిశ్చర్ శాతం ప్రభుత్వ సాధారణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలని,రైతులకు ఇబ్బందులు రాకుండా అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో బరువులు, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సరిగా పనిచేస్తున్నాయా అని పరిశీలించారు. కలెక్టర్ వెంట%నతీసశీ% సురేందర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ , తహసిల్దార్, ఉమ లత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ వాగు వంతెనను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రామారెడ్డి మండలం లోని గంగమ్మ బ్రిడ్జిని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వంతెనకు అనుసంధానమయ్యే రహదారి భాగంలో ఏర్పడిన గుంతను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. అధికారులు వంతెన భద్రత, రహదారి పునరుద్ధరణ చర్యలు తక్షణ మరమ్మతుల పై చర్చించి, సంబంధిత శాఖలను వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, రహదారి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో ఆర్అండ్బీ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రవితేజ, అలాగే రామారెడ్డి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) పాల్గొన్నారు.


## మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు

- బహుజనుల రాజ్యాధికారానికి పూలే సిద్ధాంతమే మార్గం: బీఎస్పీ నాయకులు కురిమెల్ల శంకర్



**భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గంలోని స్థానిక బీసీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ. 18వ శతాబ్దంలోనే అణగారిన వర్గాల విద్య,సామాజిక న్యాయం కోసం పోరాడి భారత చరిత్రకు కొత్త దారితీశిన మహోన్నతుడే మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు.బడుగు,బలహీన వర్గాల కోసం పూలే కలలుగన్న సమానత్వ సమాజమే నిజమైన బహుజన రాజ్యమని,ఆ సిద్ధాంతాల మీదనే మాన్యువర్ కాన్షిరాం స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ పునాదులు నిలిచాయని తెలిపారు. శంకర్ మాట్లాడుతూ పూలే చూపిన మార్గం, ఆయన విప్లవాత్మక ఆలోచనలు ఈ దేశంలో అణగారిన వర్గాల సాధికారతకు బలమైన ఆయుధాలు.పూలే కలలుగన్న బహుజన రాజ్యం నిజం కావాలంటే బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కావాలి అని ఎద్దేవా పెట్టారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కోడుమూరు సత్యనారాయణ,వైస్ చైర్మన్ కౌడగాని శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు అంకినీడి ప్రసాద్,మాదా శ్రీరాములు,మిట్టపల్లి సాంబయ్య, బిక్షపతి, మహేష్,చారి తదితరులు పాల్గొన్నారు.అందరూ కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## స్థానిక ఎన్నికలను అడ్డుకోలేం....



**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలో రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై శు క్రవారం నాడు హైకోర్టు లో విచారణ జరిగింది. ఈ దశలో సర్పంచ్ ఎన్నికలపై స్టే విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు నిర్ణయంతో ఎన్నికలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు సాగేందుకు మార్గం సులువు అయింది. తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు నిర్ణయంతో ఆశావాహులలో రెట్టింపు ఉత్సాహం పొందినట్లయింది....

## జనవరి 1 నుండి సాయిధ విరమణ....

అధికారిక ప్రకటన విడుదల చేసిన మావోయిస్టు నాయకత్వం....



**ఆలేరు నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** జనవరి 1న సాయిధర్ విరమణ చేస్తామని మావోయిస్టు పార్టీ ప్రకటన విడుదల చేసింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చతిస్గడ్ జోన్ ప్రతినిధి అనంత పేరుతో లేఖ విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని ఆ లేఖలో తెలిపారు....

## చండూరు మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వైన్స్ ను తొలగించాలని కాలనీ మహిళలు ఆందోళన...!!!



**చండూరు మండలం నవంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇండ్ల మధ్యల ఉన్న వైన్స్ లును తీసి ఊరి చివర(శివారులో) ఉండాలని కాలనీ మహిళలు...పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టినారు పక్కనే స్కూలు ఉండటం వలన స్కూలు పిల్లలకు చానా ఇబ్బందులు కలుగుతున్నాయి...తాగిన వారు పిల్లలని మహిళలని చూడకుండా మలవిసర్జన చేయుచున్నారు మరియు చానా అసభ్య కరంగా ప్రవర్తిస్తున్నారు...ఇట్టి విషయంపై ఎక్సైజ్ సీఐ,కమిషనర్ ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగింది...వీరి వలన కూడా మాకు ఎటువంటి రెస్పాన్స్ లేదు కాబట్టి ఇట్టి ధర్నా కార్యక్రమం జరిపినాము అని కాలనీ మహిళలు అంటున్నారు...అలాగే ఈ వైన్స్ ఇక్కడ కొనసాగితే ముందు ముందు చానా పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని మహిళలు కాలనీవాసులు తెలిపారు...

## సిపిఎం అభ్యర్థి విజయం కోసం కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలి

సిపిఎం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దశాదిశా నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్....



**యాదగిరిగుట్ట నవంబర్ 28. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామ సర్పంచ్ గా సిపిఎం పార్టీ అభ్యర్థి బీమాగాని మాధవి రాములు గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య చెప్పారు. శుక్రవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ఆయన మాధవి రాములు గౌడ్ తో కలిసి మాట్లాడుతూ పెద్ద కందుకూరులో గత రెండు పర్యాయాలు మాధవి, రాములు గౌడ్ లు సర్పంచులుగా పనిచేసి, గ్రామ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. మరోసారి మాధవి రాములు గౌడ్ గెలుపు కోసం గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పవర్ ఇండెక్స్‌లో మూడో స్థానానికి భారత్.. ఆ రెండు దేశాల తర్వాత..!



ఆసియా లో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. ఆస్ట్రేలియా కు చెందిన ప్రఖ్యాత థింక్‌ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025 'లో భారత్ మూడో ర్యాంకు (%ఉప్త్రఅతీస తీఖఅ\%) ను కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో నిలువగా, చైనా రెండో స్థానంలో ఉంది. ఆసియాలోని 27 దేశాలు, ప్రాంతాల సమగ్ర శక్తిసామర్థ్యాలను అంచనా వేస్తూ లోవీ ఇన్‌స్టిట్యూట్ ఏటా ఈ నివేదికను విడుదల చేస్తున్నది. సైనిక సామర్థ్యం, ఆర్థిక సంబంధాలు, దౌత్యపరమైన పలుకుబడి, సాంస్కృతిక ప్రభావం లాంటి 8 అంశాల పరిధిలోని 131 సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఈ ఏడాది భారత్ 40 పాయింట్ల స్కోరుతో తన ర్యాంకును పదిలం చేసుకుంది. అంతేగాక తొలిసారి 'మేజర్ పవర్' హోదా అందుకుంది. కరోనా మహమ్మారి తర్వాత బలమైన ఆర్థిక పునరుజ్జీవనం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాబల్యం, సైనిక సామర్థ్యం మెరుగుపడటం వంటి కారణాలతో భారత్ శక్తి పెరిగిందని లోవీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ముందున్నప్పటికీ.. చైనాతో పోల్చినప్పుడు మాత్రం ఇంకా వ్యత్యాసం ఉన్నదని నివేదిక స్పష్టంచేసింది. ఈ జాబితాలో 81.7 స్కోరుతో అమెరికా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా.. 73.7 స్కోరుతో చైనా రెండో స్థానంలో నిలిచి అమెరికాతో అంతరాన్ని తగ్గించుకుంటోంది. మరోవైపు 2019 తర్వాత రష్యా తన శక్తిని తిరిగి పుంజుకోవడం ఈ నివేదికలో ఒక ముఖ్యమైన అంశంగా నిలిచింది. జపాన్ శక్తి నిలకడగా ఉండగా.. ఆగ్నేయాసియా దేశాలు స్వల్ప మెరుగుదలను కనబర్చాయి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559